20 పేజీలు సంపుటి 5 సంచిక 15 1 అనన్య ప్రచారంగల ఏపీ పత్రిక 15-1-77 1 రూపాయి

కాగడా

- ఎందుకు తీశాను కురుక్షేత్రం?— కృష్ణ
- ఎందుకు పోయింది క్షేత్రయ్య?— ప్రశ్న
- అందరూ నటులే కానిదెవరు?— జవాబు
- ఎవరు బ్రతికినా టెక్నిక్ తోటే!—ముగింపు



ఎడిటోరియల్

తారల సెక్సు జీవితాలు: ఆరోగ్యసూత్రాలు

అక్కినేని నటించిన దేవదాసు షూటింగ్ సందర్భంలో అతివిచిత్రమైన సంఘటన ఒకటి జరిగింది. భగవాన్ తొలిసారిగా చంద్రముఖి యింటికి తీసుకుపోయినప్పుడు దేవదాసు నోట్లకట్టలు చంద్రముఖి ముఖంమీద కొట్టి మానం అభిమానం ఒదిలేసిన నీకు కావలసింది డబ్బేగా అని అసహ్యించుకుంటాడు. ఆ సంఘటనతో చంద్రముఖి పూర్తిగా మారిపోతుంది. చిత్రమేమిటంటే ఆ ఘట్టం పూర్తయినతర్వాత పాత్రధారిణి లలిత వచ్చి సెట్ బయట కళ్ళనీరు కారుస్తూ కూర్చుంది. ఏమిటీ వెధవ బ్రతుకు అన్న పరివర్తన లలితలోకూడా ప్రారంభమైంది. అంతే! అదే ఆఖరు చిత్రం ఆమె సినిమా జీవితంలో. హాయిగా కోరుకున్నవాణ్ణి పెళ్ళాడి 'పెళ్ళికి అనుమతించని అమ్మకు' ఒక గుడ్‌బై కొట్టి చక్కాపోయింది!

లలిత కనుక అలా చెయ్యగలిగింది. కొంతలో కొంత సంస్కారమూ అందుకు తగిన ధైర్యమూ వున్నాయిగనుక తెగించగలిగింది. కాని ఎందరున్నారు మనతారల్లో అలాటి నిఖార్సు రకాలు!

ఏ బస్‌స్టాండ్‌లో చూసినా (మద్రాసులో) లంగా ఓణీలు వేసుకున్న ఓపచ్చిపడుచు పిల్లా, పక్క నొకలావుపాటి హిడింబిసైజు తల్లీ కనిపిస్తూవుంటారు. బస్సుల్లో కంపెనీ కంపెనీలకు తిప్పుతూ వుంటుంది తల్లి. ఆదాయం ఎంతో కొంత అధికంగా కావలసి వుంటుంది గనుక తప్పనిసరిగా తప్పుదారి దొరికి పోతుంది. ఆతర్వాత మామూలు లంగాలుపోయి సిల్కులంగాలూ బస్సుల స్థానంలో టాక్సీలూ అవతరిస్తాయి. అదృష్టం కలిసొస్తే ఏపుణ్యాత్ముడైనా ముఖాన్ని రికగ్నైజ్‌చేసి ఓ వేషమిస్తే ఆ వేషంబాగుందని పదుగురికి అనిపిస్తే—అంతే, ఆపిల్లను తారాత్వం వరిస్తుంది. గొంగళీపురుగు సీతాకోక చిలుకగా మారడానికి ఎన్ని అవస్థలు వుంటాయో చిన్నతార పరిస్థితినుంచి పెద్ద తార హోదాలోకి పోయేవరకూ అన్ని అవస్థలూ పడుతుంది. బస్‌స్టాండ్స్‌లో కనిపించిన తల్లిగాక మరోనలుగురు 'శ్రేయోభిలాషులు' చేరిపోతారు కొంప మరీఖాళీగా వుండకూడదుగనుక! 'వ్యాపారం' చక్కదిద్దడానికి ఒక సమ్మకస్తుడవసరం గనుక పకోడీల వ్యాపారం మానేసి రోలింగ్‌ఛైర్లో కూర్చుంటాడు అయినవాడొకడు!

బ్లాక్ ఎక్కౌంట్లూ వైట్‌ఎక్కౌంట్లూ నిర్మాతలూకాల్‌షీట్లూ తారకోసం వచ్చే పెద్దపెద్ద బాపతూ అందర్నీ అతగాడు చక్కదిద్దుకుపోతూవుంటాడు. అతడు చెప్పిందే వేదంగా—యింట్లో బతికేవాళ్ళని ఒదులుకోలేని దానిగా తయారౌతుంది చివరికి తార. జ్యూసులు తాగిస్తారు, అన్నం మానిపిస్తారు. చపాతీలు అలవాటు చేస్తారు వీళ్ళు ఆమె 'శ్రేయస్సు' కోసం. తనకో వ్యక్తిత్వం తనకోఅభిరుచీ తనకనేది ఒకటొకటివుంటా యన్నది మరచిపోతుంది తార. మరచిపోయేలా 'తామునించి మరేవీ లేదనేలా' చేస్తారు వున్నవాళ్ళు. వాళ్ళు పెట్టింది తింటూ, వాళ్ళిచ్చింది తాగుతూ సంపాదించింది వాళ్ళకందిస్తూ వాళ్ళు గదిలోకి పంపించే వాళ్ళనే పురుష ప్రపంచమనుకుంటూ సాగించేస్తూ వుంటుంది జీవితం. అంతరాత్మ ఎక్కడో ఏమూలనో ఘోషిస్తూ వుండకపోదు—సుఖమంటే యిది కాదనీ పురుషులంటే వీళ్ళుకాదనీ. అయినా తప్పదు. డబ్బుతోబాటు దొరికే పురుషత్వంనుంచే అందినంతవరకూ సుఖాన్ని పిండుకుంటుంది—మనస్సు అయిష్టమూ శరీరం కించిత్తు యిష్టమూ ప్రదర్శిస్తుండగా!

ఎవడేనా ఓ మహాత్ముడు తగిలి బతిమాలో, బలవంతంచేసో మొదటిరోజు రెండు పెగ్గులూ రెండోరోజు నాలుగుపెగ్గులూ గొంతులో పోశాడా—యిక అంతే! మనస్సులో ఎక్కడో ఏమూలో ఏనరమో చెప్పే వ్యక్తిత్వపు కోరికల ఆలోచనలు తలెత్తిన కొద్దీ గ్లాసులు ఖాళీ అవుతూవుంటాయి. నిషా చాలకపోతే స్లీపింగ్‌పిల్సు చేరిపోతాయి. అవీ అంతరంగాన్ని అతిభద్రంగా పడుకోబెట్టలేకపోతే వుండనే వున్నాయి యింజక్షన్స్ 'మార్ఫియా' వగైరాలు! క్రమంగా శారీరకంగా నలుగుతూ, ముఖం కాంతివిహీనం కావడం, సెట్సులో ఒద్ధకం పత్రికలవాళ్ళపట్ల చిరాకూ అన్నీ సవ్యంగా సజావుగా ఆక్రమించేసుకుంటాయి విగ్రహాన్ని!

నేను యిలా వీళ్ళు చెప్పినట్టు ఎందుకు బ్రతకాలి. నాఐశ్వర్యంతో నామనస్సు కిష్టమైనట్టు బ్రతుకుతాను అని తార వ్యక్తిత్వం ఎదురు తిరిగిందా యిల్లంతాగోల—వూరూవాడా గగ్గోలు! దీనికేదో దెయ్యం పట్టిందని కొందరూ, ఎవడో చచ్చినాడు మందు పెట్టేసి వుంటాడని కొందరూ 'వ్యాధి' నయం చెయ్యడానికి శతవిధాలా ప్రయత్నించి సహజంగా చంపేస్తారు తలెత్తిన ఆ అంతరాత్మను! 'అయిన వాళ్ళను' ఒదులుకోలేక, సంపాదించుకున్నదంతా వాళ్ళవాళ్ళ పేరనే వుందిగనుక దానికి దూరంకాలేక 'చచ్చినట్టు' మళ్ళీ 'మంచిదాని'గా బ్రతకడానికి అలవడిపోతుంది!

పై సందర్భాలు సహజంగా చాలా తారల కొంపల్లో సర్వసహజాలు, బంగారు గుడ్లు పెట్టేబాతు తమకు తెలియకుండా పడగ్గది గుమ్మందాటి పోకుండా పరిరక్షిస్తూనే వుంటారు అమ్మలూ అక్కలూ! పొరబాటున ధైర్యస్థైర్యాలు ప్రదర్శించి ఏదీ వద్దనుకుని వలచినవాడితో పోగలిగిన తారది చివరికి అదోరకం బ్రతుకౌతుంది. అర్థాంతరంగా



నిజానికి వీళ్ళిద్దరూ పడుకున్నారు. కాని నిలబెట్టవలసి వచ్చింది ఎడిటోరియల్ మేటరు డబుల్ కాలంలో కంపోజ్ కావడంవల్ల. పడుకున్నవాళ్ళని పడుకున్నట్టుగా చూపించడంలో వుండే అందం నిలబెట్టడంలో రాదుగనుక పాఠకులు పేజీని అడ్డంతిప్పి పడుకోబెట్టుకుని ఆనందిస్తారని ఆశిస్తున్నాం: "సావాసగాళ్లు"లో జయచిత్రను మరీ మీదపడిపోతున్న కృష్ణ!

వచ్చిపడ్డ స్వేచ్ఛ మరిన్ని అనర్థాలకు కారణం అవుతుంది. వయస్సులోవున్న వాడితో పొందన్నది ఎంతమధురాతిమధురంగా వుంటుందో తొలిసారిగా చవిచూశాక రక్తం రుచిమరిగిన పెద్దపులి మాదిరిగా తయారౌతుంది. ఆ తర్వాత రోజుకోకథ! స్వేచ్ఛ వుందిగనుక తిండిలో కూడా మార్పు వచ్చేస్తుంది. గ్లాసులూ, చికెన్, మటన్, రైస్ ఒకటేమిటి—దొరికిందల్లా గొంతులోకి పోవలసిందే! అర్థాంతరంగా వచ్చిపడ్డ యీ స్వేచ్ఛ అంతకుముందున్న బరువును మూడింతలు చేస్తుంది. యూత్ అన్నది తీగలు సాగడం మొదలెట్టి క్రమంగా జారిపోగా "పోగులుచేసి బస్తాలోకి ఎత్తినట్టు" మూటలు కట్టుకోవలసి వస్తుంది! ఆర్నెల్లు తిరక్కుండానే నడుం నాలుగు మడతలు పడుతుంది. పడుచుతనం పక్కకు తప్పుకోగా చివికిన ప్రౌఢతనం ప్రవేశిస్తుందా స్థానంలో. తారాత్వపుహోదానిలబెట్టుకుందుకు పోరాటం సాగిస్తుంది పరిశ్రమతో. శరీరం బలహీనమైనప్పుడు సూక్ష్మక్రిములు సులువుగా ప్రవేశించగలిగినట్టు యీ తార బలహీనస్థితిలో పడిపోగానే మరోతార ఆస్థానాన్ని ఆక్రమించుకుని కూర్చుంటుంది!

ఇది సాధారణంగా చాలామంది తారల పరిస్థితి.

"Youth is wasted on the Young"—అన్నాడు 94 ఏళ్ళు బ్రతికిన జార్జి బెర్నార్డ్‌షా. నిత్యయౌవనంగా నిత్యసంతుష్టిగా వుండాలని ప్రతిమనిషీ ఆశిస్తాడు. అయితే దాన్ని సాధించుకోవడం ఎలా—అన్నదే ప్రశ్న. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తారల యౌవ్వనాన్ని సదా నిలబెట్టడానికంటూ కొంతమంది ప్రఖ్యాతి చెందిన డాక్టర్లు వున్నారు. జాన్ కెన్నడీకి ఎప్పుడూ ఒక 'యూత్' కాపాడగలిగే డాక్టరు కూడా వుండేవాడు. విన్‌స్టన్ చర్చిల్‌కు చచ్చేంతవరకూ యౌవనాన్ని నిలబెట్టిన డాక్టర్లు వున్నారు. నిన్న మొన్నటి రష్యన్ నాయకుడు కృశ్చేవ్ కూడా నాలుగు రోజులకొకసారి 'యౌవనం' కాపాడ గలిగే డాక్టర్లను చూసేవాడు. ఫేమస్ యాక్టర్ కారీగ్రాంట్ 67 ఏళ్ళు వచ్చినా ముప్ఫయ్ ఏళ్ళవాడిగా కనిపించడానికి ఎన్ని లక్షలు ఖర్చుపెట్టాడో స్వయంగా ఒప్పుకున్నాడు. అమ్మమ్మలు మెర్లిన్ డీట్రిచ్, ఎలిజబెత్ టైలర్లు యిప్పటికీ నవనవలాడుతున్నారంటే 'యూత్ డాక్టర్ల' మహిమ ఎంతైనా వుంది.

అక్కడిదాకా యెందుకు—అరవై ఏళ్లు దాటిన యం.జి.ఆర్, యాభైఏళ్ళుదాటిన రామారావు నాగేశ్వరరావులు, యిప్పటికీ—ఆతరం నుంచి యీతరం వరకూ మిసమిసలు కులుకుతున్న జమున పద్మిని వీళ్ళ సంగతేమిటి? వారివారి 'యూత్' కాపాడుకున్న రహస్యాలు వారికి తెలుసు—

(తరువాయి 12 వ పేజీలో)

ముఖచిత్రాలు:-సురేష్ అధినేత శ్రీరామానాయుడు నిర్మిస్తున్న హిందీ సోగ్గాడులో సీతల్, నాజ్‌నీన్

ఎడిటర్స్ మెయిల్

ఎల్. చంద్రమౌళి-శ్రీకాకుళం

గత సంచికలో ఒక సందర్భంలో మిమ్మల్ని మీరు కుర్రవాడుగా వర్ణించుకున్నారు. నవ్వు కున్నాను. ఇంకా మీరు కుర్రవారా?

కాకినాడ నుంచి నలుగురమ్మాయిలు వచ్చా రొకసారి. కాగడాశర్మగారు న్నారా అని అడిగితే "ఎక్కణ్నుంచి వచ్చార"ని అడిగి "బయటకు వెళ్ళారు యిప్పుడే వచ్చేస్తారు కూర్చోండి" అన్నాను, మాపక్కింట్లో ఒక ముసలి పహల్వాన్ వుంటే పిలిపించి కన్ను గీటి ఆయన్ను కాగడాశర్మ అని పరిచయం చేశాను. వాళ్లు సడన్‌గా లేచి నిలబడి వెళ్ళొస్తాం అని నమస్కారం చేసేశాటు భయం భయంగా ఆ బుర్ర మీసాలూ సగంగుండూ బలిసినఒళ్లూ చూసి! ఫార్సు చూస్తున్న నేనున్న యింటావిడ (బ్రహ్మాండమైన ప్రౌఢ) ఆరు కాఫీలు పట్టుకొచ్చి అక్కడ పెట్టి కిలకిలా నవ్వింది. తర్వాత ఆనలుగురూ రెండు రోజులుండి ప్రతిరోజూ రెండో రౌండు తర్వాత నేను చెప్పే ప్రతి మాటకూ చప్పట్లుకొట్టి వెళ్ళారు, ఆ నలుగురిలో ఒకామె నన్ను ఎత్తుకోగలదు! నిజం నమ్మండి!

మంజుల మంజుల అంటూ కొల్లలు రాసి వెర్రెక్కించేస్తున్నారుపాఠకుల్ని. మాతృప్తి కోసం ఒక ఫొటో అయినా వెయ్యకపోతే ఎప్పుడో అందరం కలిసి మెరుపు దాడి పలిపే ప్రమాదం తప్పదు! ఏమంటారు!

వేస్తే ముఖచిత్రమే వెయ్యాలి. వచ్చిన చిక్కల్లా అంత ముఖ చిత్రంలోనూ కుడిదిగాని ఎడమదిగాని ఒక భాగమే యిముడుతుంది. అది చాలనుకుంటే తప్పకుండా ప్రచురిస్తాను!

దీపను చూసిన తర్వాత తిండి సాయింతం లేదు. ఏం చెయ్యమంటారు!

విశాఖ పట్నంలో 'సరుకు' లోపం లేదని ఎన్నిసార్లో రాశారు మన పాఠకుడు యర్రమిల్లి నరసింహంగారు! పిట్లం కట్టుకుపోయిన సరుకు బయటకు పోతేగాని ఆకలన్నది వెయ్యదు మీకే గాదు ఎవరికైనా! అందుకు ప్రయత్నించండి. ఆ తర్వాత తిండేకాదు ప్లేట్లూ కంచాలూకూడా తినేస్తారు కొరుక్కుని!

కమలాహసన్ మీద మీ అభిప్రాయం?

పాటి మగతనం గల వాళ్ళమీదా ఆడపిల్లల్ని చిందర వందరగా చిత్తు చేసెయ్యగల వాళ్ళమీదా కించిత్తు యీర్ష్య సహజం నాకు!

తక్కిన తారలను వర్ణించినట్టు విజయ నిర్మల్ని ఎందుకు వర్ణించరు? నిజం చెప్పాలి! దొంకతిరుగుడు సమాధానం వద్దు?!

మా మంజుల మండిపడుతుంది. ఆమె దృష్టిలో విజయనిర్మల ఒక్కతే ఆడది!

ఈ మధ్య తారలు తమ పుట్టిన రోజులు సెట్స్‌లోనే చేసేసుకుంటున్నారు. కారణం?

ఇంట్లో చేసుకుందుకు తీరుబడిదొరక్క! నిజం చెబుతున్నాను—నమ్మండి. కొంతమంది తారలిప్పుడు కూర్చుని పాస్ చేసుకుందుకు తీరుబడిలేక నించునే ఆ పని చేసేసి పరుగులు పెడుతున్నారు! తుప్పల్లో చుట్టేసే డబ్బాలు ఏడాదికి తొంభై కదా యిప్పుడు మరి!

కె. ఎస్. రావు-రాజోలు

ఓ పిల్లవుంది. పరమ నలుపు. ముఖం బాగుండదు. వయస్సు పద్దెనిమిదైనా పన్నెండేళ్ళ పిల్లలా బక్క నక్కలా వుంటుంది. ఆమెకు మీరంటే మహాపిచ్చి. ఏం చెయ్యమంటారు? యీ వూరు పాఠకులం అందరం కలిసి ప్రోమిస్‌చేశాం-మీ దగ్గరకు పంపిచేస్తామని?!

తలుపులు తినేవాడికి అప్పడాలా! అయినా ఫరవాలేదు. పంపించండి! స్మశానం దగ్గిర యిల్లు కట్టుకుందుకు ఎవడూ భూమికొనుక్కోడు. నా మిత్రుడొకడు అపని చేశాడు. అందులో దొరికింది పెద్ద ఖజానా గుడిసెవేసుకుందా మనుకున్నవాడు మూడంతస్తుల మేడకట్టేసి 'నువ్వెందుకూ పనికిరావం' టున్నాడు నన్నిప్పుడు. ఏ పట్టలో ఏముంటుందన్నదిముందుగా చెప్పలేంగా!

పెద్దన్నయ్యలో సంగీతను చూశారా? ఎలా వుంది?

కప్పను మింగిన పాములా! అప్పలా దొచ్చి కాలరు పట్టుకుంటే చుట్టూ ఎవరేనా చూస్తున్నారేమో అన్న సిగ్గుతో బిక్కచచ్చిన ఋణగ్రస్తుడిలా! ఎక్స్‌ప్రెషన్ ఒదిలేస్తే ఫిజిక్ బాగుంది. ఎంతో కొంత ఆనందించవచ్చుగా అక్కడో యిక్కడో చూస్తూ!

పెద్దన్నయ్యలో కూరగాయలమ్మే పిల్ల (రాజుబాబు కాంబినేషన్) ఎవరు?ఎలావుంది మీకు?

ఆపిల్లే నాయింటికొస్తే గంప నెత్తిని పెట్టేసి. కావాలంటే నేను దాచుకున్న బాటిల్‌కూడా దానికిచ్చేసి "యీ జన్మకి నన్నొదిలెయ్" అని ఓదండం సాష్టాంగంగా పారేసి తప్పించుకుంటాను. దర్శకుడు పి. డి. ప్రసాద్ టేస్టు అత్యద్భుతం! ఏపిక్చరు హిట్టయిందిగనుక!!

సంసారంలో సరిగమలుప్రభకీ పెద్దన్నయ్యలో ప్రభకీ తేడా ఏమిటి?

మొదటి ప్రభ ఉతికి యిస్త్రీచేసినట్టు నిగనిగలాడింది ఎక్కడా మడత నలగ నట్టు! రెండోప్రభ చీప్ లాడ్జిలోసింగిల్ రూములో బెడ్‌లా ఏటిఉమిటోగా ఏదో ఏదోగా కనిపించింది యింత కంటె దోమలు ముసిరే డైనేజిగట్టు మెరుగన్నట్లు!



మగవాడు చెంగుపట్టుకున్న తర్వాత చెంగున గంతేసి ముందుకు దూకకపోయినా చైతన్యం లేనిదానిలా ఏఆడదీ వుండలేదు. తప్పించుకుందుకు ప్రైవెయ్యటం అన్నది కించిత్తు బెట్టుసరిమాత్రమే. బెటుసరి చూపని ఆడదాన్ని రెండోసారి ముట్టుకోలేడు మగవాడు! తలుపులు బార్లా తీసిపారేసి ఎవరికోసం కృష్ణ జయచిత్ర యీశృంగారం ప్రదర్శిస్తున్నారన్నదానికి జవాబు 'సావాసగాళ్ళు'లో లభిస్తుంది మనకు!

యర్రమిల్లి నరసింహం-విశాఖ

సిరిసిరిమువ్వ చూశారా? చాలా బాగుంది. రివ్యూ రాస్తారా? అమెరికా అమ్మాయీ దేవుడే గెలిచాడూ నచ్చిన మీకు యిది యింకా ఎంతో నచ్చుతుంది. జవాబు?

దర్శకుడు విశ్వనాథ్ చాలా గొప్పవాడు. కనుక సహజంగా పత్రికల వాళ్ళంటే చిన్న చూపు. ఓ సీత కథకీ, మాంగల్యానికి మరోముడికీ ప్రివ్యూలు వేసి 'గొప్ప గొప్ప' వాళ్ళని బాల్కనీకి పంపించి పత్రికలవాళ్ళకి సీట్లుకింద ఏర్పాటుచేశారు. పత్రికల వాళ్ళు తిరుగుబాటుచేస్తే 'సారీ'లు చెప్పుకుని స్పెషల్ షోలు ఏర్పాటుచేశారు! మాంగల్యానికి మరోముడి నిర్మాతలు ఆయన్ని ముఖ్యుడుగా ప్రెస్ కాన్ఫరెన్సు పెడితే ఆయన రాలేదు! పత్రికల వాళ్ళ నిందలు నిర్మాతలు పడ్డారు. సిరిసిరిమువ్వ నిర్మాతలుకూడా చాలా గొప్పవాళ్ళయి వుండాలి. అందుకు నిదర్శనం 'ప్రెస్ షో' అనేదే యివ్వలేదు. యీ చవటలు రాస్తే యెంత రాయకపోతే యెంత అన్న నమ్మకం వాళ్ళకీ బ్రహ్మాండంగా వుండి వుండవచ్చు! మొత్తం మీద బాగుందిగా! సంతోషం!!

సిరిసిరిమువ్వలో జయప్రద మరీ వెదురు ముక్కలా వుంది. డాన్సర్‌కి కావలసిన బరువులు కొంచెంకూడా లేవు. కాస్త ఒళ్ళు చెయ్యమని సలహా యివ్వకూడదూ?

ఇవ్వచ్చు! కాని ఒళ్లొచ్చే సీజను కాదిది ఎంత ప్రయత్నించినా! ఏడాదికి ఎనభై సినిమాలు తయారౌతున్నాయి. ప్రొడ్యూసర్లు రెండువందల యాభై మంది! పైగా దర్శకులు హీరోలై కూర్చున్న రోజులు!

చంద్రమోహన్‌కి 36 ఏళ్ళవయస్సు వచ్చినా సిరిసిరి మువ్వలో ఆనాటి కుర్రాడిగానే కనిపించాడు. శుభాకాంక్షలు తెలియచేస్తారా?

చెయ్యను! నలభై అయిదు వస్తే తప్ప 'హీరో' అనిపించుకోలేడెవడూ యీ పరిశ్రమలో! చంద్రమోహన్ హీరో కావడానికింకా తొమ్మిదేళ్ళ టైముంది!

శృంగారలీలలో జెమినీగణేశన్‌ని చూశారా? కాకినాడఓల్గారెస్టారెంటు పూరీలా ముఖం, సూర్యకాంతానికున్నంత బొజ్జ — చూడలేక చచ్చాం! ఎందుకిప్పటికీ యింత డిమాండ్!?

మీరు చెప్పిన లక్షణాలున్నవాడు సినీ ఫీల్డులో చాలామంది ఆడవాళ్ళకి అవసరం. ఎందుకన్నది ఎంత సైంటిఫిక్‌గా ఎనలైజ్ చేసినా నాకే అర్థంకాలేదింత వరకూ. మగాడికి డిమాండన్నది ఎంత మంది ఆడవాళ్ళతో పోగలుగుతున్నాడన్నదాన్నిబట్టి యిస్తారు నిర్మాతలు!

ఆర్. ప్రభాకర్—హుజూరాబాద్

"కర్ణచిత్రంలోని హైలైట్సు కురుక్షేత్రంలో లోపాలు కావు. కాని కురుక్షేత్రంలోని హైలైట్సు కర్ణచిత్రంలో లోపాలు" అని అన్నారుగదా! కృష్ణ అర్జునుడుగా నటించడం పెద్ద లోపం కాదా?

మా మంజుల వెక్కి వెక్కి ఏడ్చిందో రోజున యింట్లో పనిమనిషి ఏదో చేసేశానని! వెరైటీలో సుఖాన్ని గుర్తించనివాడు ప్రపంచంలోపనికి రాడనిఓదా

ఎడిటర్స్ మెంటల్

ర్చాను. సీతారామరాజుగా ఒప్పుకున్న ప్రజలు అంతకు వందరెట్లు అంగీకరిస్తారు కృష్ణను అర్జునుడుగా! కావలసింది ఉద్రిక్తతకు సంబంధించిన 'రిజల్టు'గాని యెవరన్నది ప్రశ్నకాదు!

సి. సుబ్రణాచారి—రాజమండ్రి

తూర్పుపడమరలో నటించిన కొత్త నటి మాధవి పదవ తరగతి పాసయిందిట. పది రూపాయల నోటుమీద ఆటోగ్రాఫ్ తీసుకున్నాను. ఆనోటు మారుద్దామంటే మనస్సు ఒప్పుకోవడంలేదు. ఏంచెయ్యమంటారు?

కూరగాయలమార్కెట్ దాటితే వచ్చే మొదటి జంక్షన్ తర్వాత రైట్లో వచ్చే రెండో సందులో మాణిక్యం అని ఒకమె వుంటుంది. మరో యిరవై ఆమెకిచ్చేసి యీనోటుపెట్టి క్లీన్ చేసేసుకోండి!

ఇక్కల చలమయ్య—జగన్నపేట

జయమాలిని మీద మీ అభిప్రాయం?

చూడవలసిన భాగాలన్నీ చూసేశాం ఏదో కొంచెం తప్ప! ఆ కొంచెంగురించి ఆలోచిస్తూ చచ్చేకంటె 'ఘనం' గా వున్నదాన్ని గురించి ప్రయత్నించడం మనహాబీ!

జె. హరిబాబు—మిట్టపాలెం

హేమా చౌదరి గురించి నాకు చాలా తెలుసు. మరి మీకేం తెలుసు?

బరువులు తూగే పొడగరి అనీ, పచ్చబంగారం ఎంతైనా యిచ్చెయ్యదగ్గ నల్లబంగారమనీ! మీకుతెలిసింది నా కొద్దు!!

వై. శ్రీనివాసరావు—హైదరాబాద్

ఆంధ్రపత్రిక శ్రీనివాస్ శోభన్‌బాబుని హీమేన్‌అనీ వాణిశ్రీని అగ్రనటి అనీ రాస్తూవుంటారెప్పుడూ? 'జ్యోతి' లో జయసుధ అగ్రనటి కాదా? సీతారామరాజులో కృష్ణ హీమేన్ కాడా? ఏమిటీ పక్షపాతం?

ఈలిటిగేషనే నచ్చదు నాకు! 'పక్షపాతం' అని మీరంటున్న శ్రీనివాస్‌కు కృష్ణా జయసుధా యిస్తున్న విలువ యిప్పుడు మీకు తెలియదు! ఏబాధరగిలినా ఆర్టిస్టులు ఎడ్జస్టు చేసుకుంటారు ఒకరోజు కాకపోతే ఒకరోజైనా ఏదో పేరుపెట్టి తమనూ పొగుడుతాడన్న నమ్మకంతో! శోభన్‌బాబు మగతనం ఘాటు మనకేంతెలుసు చెప్పండి శ్రీనివాస్‌కి తప్ప!!

ఎ. దొర—బెర్హంపూర్

ఈనాటి తారలతొడలూ వక్షోజాలూ గుర్తుంటున్నాయి తప్పితే ముఖాలు గుర్తుండడం లేదు. ఎన్ని సినిమాల్లో చూసినా "ఎవరు?" అని అడగవలసి వస్తోంది పక్కవాణ్ణి! ఏమిటంటారు కారణం?



కట్టుకున్న ఆడది పక్కింటి పేరమ్మత్తతో సినిమాకిపోయినప్పుడు పళ్ళమ్మేపిల్ల పిటపిట లాడుతూ వూడిపడడం అన్నది ఆరోజు 'రాసిఫలాల్లో' రాసి వుండదు. ఏదైనా అనుకోకుండా అనూహ్యంగా తటస్థపడ్డప్పుడే థ్రిల్! మోహన్‌బాబు ఎంతకి బేరమాడతాడో ఎంతసేపు నిలబడతాడో "ఓ మనిషీ తిరిగిచూడు" చిత్రం చూస్తే తప్ప చెప్పలేం!

ముఖానికీ ఎక్స్‌ప్రెషన్స్‌కీ కాకుండా రానురాను ప్రేక్షకులు తొడలకీ వక్షోజాలకీ విలువయిచ్చి కొన్నిచిత్రాల్ని హిట్ చేసేశారు. 'వీళ్ళ ముఖాలకవి చాలు' అన్నట్టుగా అవే చుట్టేస్తున్నారు రీళ్ళలో నిర్మాతలు! సీతాకళ్యాణం చూసి చచ్చాము గనుకనా—తొడలూ వక్షోజాలతో చచ్చిపోతున్నాం అనడానికి!!

శిరసాన రాంబాబు—ఆముదాలవలస

కురుక్షేత్రంలో కృష్ణుడు కవచం వేసుకున్నాడట! కృష్ణుడుకవచం వేసుకున్నట్టుఎక్కడా చదవలేదు! కృష్ణుడికి అంత అవసరంఏమొచ్చింది?

శృంగారంలో బట్టలుతీసెయడంఅన్నది ఎంత అవసరమో, యుద్ధరంగంలో కవచం వేసేసుకోవడం అన్నదికూడా అంతే అవసరం. 'నేను ఫాంటుతోనే పడుకుంటాను' అంటే నీఖర్మ అని ఒప్పుకోవచ్చు డబ్బుకోసం వచ్చిన ఆడది. నేను కవచం వేసుకోను అని కృష్ణుడు భీష్మిస్తే భీష్ముడిబాణపరంపర కృష్ణుడి గుండెల్ని చీల్చి పారేసి వుండేది! కృష్ణుణ్ణి చొక్కాకూడా లేకుండా చూడ్డానికి అలవాటు పడ్డ మీకు కవచం ఆశ్చర్యకరమే మరి!

ఓపెద్ద స్పెషల్‌ట్రైన్‌లో జైపూర్‌అవుట్‌డోర్ షూటింగుకుపోతూ కృష్ణ పత్రికల వార్ని అందర్నీ తీసుకుపోయాడట? మరి మిమ్మల్ని ఎందుకు ఒదిలేసినట్టు?

కృష్ణ ట్రెయిన్‌లో పోలేదు. పత్రికల వాళ్ళని ట్రెయిన్‌లో పొమ్మని తను దర్జాగా ప్లేన్‌లో పోయాడు! ప్రివ్యూల్లో కింద కూర్చోపెడితేనే కుళ్ళిపోయిన పత్రికలవాళ్ళు కృష్ణ పిల్చేసరికి ఆర్రోజులు రైల్లో పోయారు ఆయన్ను ప్లేన్‌లో పంపించి! మనకలాటి మర్యాదలు లేవు. అందుచేత మనం పోలేదు! 'నేను ప్లేన్‌లో పోతున్నాను. మీరు రైల్లో రండి' అని నన్ను యీ జన్మలో అనలేడు కృష్ణ! అదే అతని డిగ్నిటీ. అదే మన డిగ్నిటీ!!

కె. పురుషోత్తమపాత్రో—విశాఖ

ఒక యువతీ ఒక యువకుడూ తొలిసారిగా చూసుకునేప్పుడు వారిలో ఏభావాలు రగులుతాయంటారు?

ప్రప్రథమంగా చూసుకున్నప్పుడు భావాలు రగలవు. అతడూ, ఆమే కూడా పరస్పరాకర్షణలు గలవాళ్ళయితే అతడికిక్రిందా ఆమెకు పైనా ఏదేదో జరుగుతుంది! అది జరిగిన తర్వాత రెండోసారి కలుసుకున్నప్పుడే 'అసల్ది' అన్న ఆలోచన ప్రారంభమౌతుంది!

గాయకుడు రామకృష్ణ జాతకం బాగుండలేదనుకుంటా. అక్కినేని మూడు పిక్చర్లూ వరుస ప్లాపులు!?

ఆ కలసు 'దినవార' పత్రికల వాళ్ళిచ్చారు! పాపం ఆయన వాళ్ళడిగింది ముట్టజెప్పలేనన్నాడట! అక్కినేని ఎన్నుకున్న పాత్రలవల్ల అవి ప్లాపులు తప్పితే పాటల వల్ల కాదన్న యింగితజ్ఞానం ఆంధ్రులకు లోపించలేదు గాని ఆంధ్ర పత్రికనే నమ్ముకున్న అక్కినేని, రామకృష్ణను మార్చెయ్యడంలో ఆశ్చర్యం లేదు!!

లేడీ డాక్టర్ను ప్రేమిస్తే 'మజా' వుండదంటారు కొందరు. కారణం!

మాంచి స్పీడ్‌లో వున్నప్పుడు సడన్‌గా లేచిపోమ్మని తను లేచిపోతుంది పేషంటు ఫోన్‌కాల్ విని! నిజానికే ప్రపంచంలో మహత్తర త్యాగజీవి! సుఖమెరుగని దేవత! లేడీ డాక్టర్నుంచి 'మజా' పొందాలంటే, దొరికితే వూరుమార్చేసి ఏవూటీయో చెక్కెయ్యండి! కావాలంటే నేనూ వస్తా సరదాగా తోడుగా!!

మనస్సు అంటేయేమిటి? అదెక్కడ వుంటుంది?

మనస్సు అంటే మన్ని ఒకేదారి పట్టించి ఆదార్లోనే నడిపే ఒక రాక్షసి! అది వుందని మనం నమ్మినంతవరకూ ఆదిమనతోనే వుంటుంది. దానిష్టం వచ్చినట్టు నడిపిస్తుంది! ఛీ- ఫో- అని తోసిపారేస్తే కుళ్ళి చచ్చిపోయి మన్ని 'ఫ్రీ'గా ఒదిలేస్తుంది. ఆ తర్వాత యీ ప్రపంచంకాదుగదా దేవుడు కూడా దండం పెట్టేస్తాడు మనకి!

ఎస్. ప్రకాశరావు—తాడేపల్లి

ఒక అభిమాని ఒక అభిమాన నటుడికి రిజిష్టర్డ్ పోస్టులో ఒక లేఖ రాశాడు. జవాబులేదు. మీకామెంట్?

అలాటి పిచ్చివాళ్ళు రోజూ వందమంది రాస్తారు. అంతమందికీ జవాబివ్వాలంటే ఎంత ఖర్చు అవుతుంది నటుడికి! ఆబుద్ధి వుండద్దూ మనకి!!

సి. వి. చలపతిరావు గుడివాడ

"అనన్య ప్రచారంగల పత్రిక" అని యీ మధ్య చాలా పత్రికలు వేసేసుకుంటున్నాయి. ఇందులో ఎవరిది నిజం?

పాఠకుల సంఖ్య పెరిగిందన్నది. అడిగే వాళ్ళు లేనందున వేసేసుకుంటున్న వాళ్ళూ వున్నారు అక్రమంగా! అదో పిచ్చి సంతృప్తి! ఏంచేస్తాం!

బోనాల మోహన్‌రావు—మిర్యాలగూడా

సెన్సారు రూల్సు స్ట్రిక్ట్ అయిపోయాయని అదనీ యిదనీ అదర గొట్టేశారు ఆమధ్య! ఏంజరిగింది! సినిమాలు ఎప్పటిలాగే వుంటున్నాయి. ఏం చెబుతారు జవాబు?

ఏదో హడావిడి సృష్టించడం కోసం ఏదో ప్రకటన వచ్చేస్తూ వుంటుంది మీకు కావలసింది కూడా అదేగదా!

తారలు తరచు తమ పెదవులను నాలుకతో రాసుకుంటూ వుంటారు. ఎందుకు?

అరిపోయిన పెదవులకు 'తడి' పెడితే నిగారింపు వస్తుంది. కొంతమంది రాత్రి 'మంట' చల్లార్చుకుందుకుకూడా ఆపని చేస్తూ వుంటారు!

అందాల నటి రాజశ్రీకి యింక భవిష్యత్తు లేదంటారా?

ఆమె కావాలనుకుంటే వుంటుంది! 'వున్నది' చాలనుకుంటే వుండదు!

యర్రమిల్లి నరసింహం—విశాఖ

మీ జీవితంలో ఎప్పుడైనా అందమైన కన్నెపిల్ల ఆడదెయ్యం రూపంలో తటస్థించడం జరిగిందా?

(తరువాయి 15 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

ఇవటూరి దుర్గాప్రసాదరావు-తుంగభద్రడాం

ఒక సంచికలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ రామారావు నాగేశ్వరరావులలో నాగేశ్వర రావే నటుడన్నారు. నా దృష్టిలో రామా రావు మహా నటుడు. మీకు పక్షపాతం తగునా?

అది పక్షపాతం కాదు, నా ఖర్మ! నటించేవాడు నటుడౌతాడు. నాగేశ్వరరావు యిరవై నాలుగు గంటలూ నటిస్తూనే వుంటాడు. రామారావుకు ఆనటన తెలి యదు. కొంతైనా నిజాయితీపరుడు! ఇదీ నాఉద్దేశం! ఇప్పటికీ మీ కర్థం కాక పోతే నిజంగా ఖర్మే!

వై. వి. ఎస్. శర్మ—తాడేపల్లిగూడెం

కురుక్షేత్రంలో కృష్ణుడుగా శోభన్‌బాబుది పైచెయ్యి అవుతుందా? అర్జునుడుగా కృష్ణది పైచెయ్యి అవుతుందా?

నాగేశ్వరరావూ రామారావూ కలిసి నటించిన చిత్రాల్లో ఎప్పుడూ రామా రావుదే పైచెయ్యి అయింది. అందుకు కారణం ఏమిటో ఆ కారణంవల్లనే కురుక్షేత్రంలో తప్పకుండా కృష్ణదే పైచెయ్యి అవుతుంది. కృష్ణపాత్ర సుతారంగా సాగుతుంది సహజంగా. అర్జునుడు రణరంగాన గానీ మాటల్లో గానీ విలయతాండవమూర్తి. నోరున్న వాడిదే రాజ్యంకదా మరి!!



సన్నబడ్డకొద్దీ హుషారూ ఉద్వేగమూ పెరుగుతాయంటారు ఆడపిల్లల్లో. వాణిశ్రీ నాజూకు తనంలో నీరసం తొంగిచూస్తోంది యీమధ్య. తెచ్చిపెట్టుకుంటున్నట్టుగా కనిపి స్తోంది యీ హుషారు! మరీ యింత సన్న బడ్డం మంచిదికాదేమో ఆలోచించుకోవాలి ఆమె 'రాజా కోరిన రోజా' చూసైనా!!

కె. యస్. రావు—రాజోలు

రాజా తర్వాత పల్లెసీమకూడా చూశాను. జయసుధ జ్యోతిలక్ష్మిలా తయారై పోతోంది రానురాను. పల్లెసీమలోపాత్ర చూసేవుంటారు. రంగనాథ్ మీద ఎక్కిసి అటూయిటూ దొర్లేస్తూ చేసిన అల్లరి చూస్తే మీకేమనిపించింది?

సినిమా కథల్లో తప్పితే అంతంత ఎత్తులూ వెడల్పులూ వున్న ఆడపిల్ల, మీదపడి దొర్లి దొర్లించేస్తుంటే నపుంస కుడుకూడా ఏదో కొంతైనా చేస్తాడు ఆసక్తి లేకపోయినా! జయసుధ శ్రమంతా వ్యర్థమై పోయినందుకు సానుభూతీ రంగనాథ్ మీద ఏవగింపూ రెండూ కలిగాయి నాకు! కథలో తగినంత ప్రాధాన్యతలేని పాత్రలకు సిద్ధపడితే త్వరలోనే జయసుధ జ్యోతిలక్ష్మి అయిపోవడం, ఆ చిత్రాలు రెండో వారానికే చచ్చిపో వడం ఖాయం!

వయస్సొచ్చిన ఆడపిల్లలంతా తుప్పల్లోనూ డొంకల్లోనూ షంతిల్లోనే తిరుగుతూ వుంటారు "పల్లెసీమ" చిత్రంలో! నిజానికి పల్లెసీమల్లో అలాటి దృశ్యాలు ఎప్పుడైనా ఎక్కడైనా చూశారా మీరు?

స్టూడియోలూ సెట్సూ మానేసి వూళ్ళ మీద పడ్డారిప్పుడు నిర్మాతలు. ఇళ్ళ ల్లోనూ తుప్పల్లోనూ తీసెయ్యక తప్పదుగామరి? తారలమీద గ్రామమున్న వూరిపెద్దలు రెండపూటలూ తిండీ గిండీ అరేంజ్ చేసేస్తున్నారు ఫ్రీగా! ప్రొడక్షన్ కాస్టు తగ్గిపోవడంలేదూ యీపద్ధతివల్ల! అనేక సార్లు చెప్పా నుగా ఓఅరడజనుమంది ఆర్టిస్టుల్ని పట్టుకుపోయి తుప్పల్లో చుట్టుకు చక్కావచ్చేస్తున్నారు డబ్బాలని!!

కొత్తగా వస్తున్న—వచ్చిన— కొంత మంది హీరోల్లో కుర్రతనం కనిపించడం లేదుసరిగదా మరీ ఒకరిద్దర్లో గుమ్మడీ నాగభూషణం కనిపిస్తున్నారు! ఏమంటారు!

ఆల్‌రెడీ నలుగురో అయిదుగురో పిల్లలున్న హీరోల్లో కుర్రతనం ఆశిం చడం అన్నది మీతప్పే! నీరసం వచ్చేశాక హుషారుగా వుండాలంటే మీకు మాత్రం సాధ్యమా! మరికొందరు "నాకు ఓపికలేదు. నువ్వేంచేసుకుం టావో నువ్వేచేసుకో" అన్నట్టు అప్ప గించేస్తున్నారు శరీరాల్ని ఆడపిల్లలకు! నిజమే మీరుచెప్పింది!



అడ్డదిడ్డంగా అడయారు మర్రిచెట్టులా విస్తరిస్తారు కొంతమంది. కె. ఆర్. విజయ ఎంత లావెక్కినా కోనసీమ అరటి మానులా ప్రపోర్షనేట్‌గా పెరుగుతోంది. లావెక్కిన కొద్దీ సహజంగా 'కాంక్ష' నశిస్తుంది కాంతలకు. విజయలో లావుతో బాటు కాంక్ష కూడా పెరుగుతోందన్నది చూడగలం ఆ చూపుల్లో. 'తల్లిమనసు'లో ఎంతెంత ఎత్తులైనా చూడగలరు ప్రేక్షకులు!

శ్రీధర్ రంగనాథ్ మురళీమోహన్ వగైరాల రాకతో పైపైకి రాబోయిన రామకృష్ణ పరిస్థితి కాస్త దెబ్బతిందని పిస్తోంది. నా ఊహనిజమేనా?

కొంతవరకూ నిజం. సరైన పాత్రలు పడకపోవడం, పడ్డ కొద్ది పాత్రల్ని సవ్యంగా ఉపయోగించుకోక పోవడం కూడా కారణాలే. మనిషి పెరిగాడే గాని "స్థాయి" ఎదగలేదు!!

పాత్ర పిడికిడే అయినా పల్లెసీమలో అపర్ణ కొబ్బరి ముక్కలావుంది. ఏమనిపించింది మీకు?

ఆసినిమాలో ఎవరు ఎవరో ఏమీ అర్థంకాలేదునాకు! అందరూ అపర్ణల్లాగే కనిపించారు. అందరూ జయసుధ ల్లాగే కనిపించారు. పట్టుమని పది సెకన్లయినా నిలబడి కనిపించి ఛస్తేగదా ఏముఖమైనా! ఒక్కటి మాత్రం ఒప్పు కుంటాను. ఆడపిల్లలందరూ బాగానే వున్నారు—కాస్త పళ్ళెత్తున్న యింకో పిల్లతోసహా।

టి. సుధీర్—తాడేపల్లిగూడెం

నాకు సెన్సారు బోర్డు మెంబరు కావాలని వుంది. అర్హతలు ఏమిటి?

నిర్మాత చెల్లించిన ముడుపు తీసుకుని కొన్ని చిత్రాలకు హాజరు కాకుండా వుండడం మొదటిఅర్హత. ఆచెత్త చిత్రాన్ని మనతో కలిపిచూస్తూ మన కంటె ఎక్కువగానే తిడుతూ "సెన్సారు రోజున నేను వెళ్ళలేదు" అని తప్పిం చుకోవడం రెండోఅర్హత!

విడుదలైనచిత్రానికీ అత్తారింటికెళ్ళే అమ్మా యికీ తేడా ఏమిటి?

విడుదలౌతున్న చిత్రాలకు(చాలావరకూ) రెండోరోజునే వచ్చేస్తోంది కడుపు! అబ్బాయి ఎంతగా ఎంతెంతగా శ్రమ పడ్డా ఖచ్చితంగా తొమ్మిది నెల్ల తర్వాతే పుడుతుంది బిడ్డ అత్తవారింటి కెళ్ళిన ఆడపిల్లకి! చిత్రానికి వచ్చిన కడుపువల్ల నిర్మాతకి గెడ్డం పెరుగు తుంది. పిల్లకొచ్చిన కడుపు వల్ల వంశం పెరుగుతుంది!!

శోభన్‌బాబు నటించే ఏచిత్రమైనా చూడండి—తల్లి అంజలి! చెల్లెలు రోజా రమణి! నాయకి జయసుధ తప్పితే మం జుల! ఆయన చిత్రాల ఫెయిల్యూర్స్‌కి యిదొక కారణం అంటాను నేను. ఏమం టారు?

శోభన్‌బాబుని నేనుకాదు. ఆయన ఆలో చించుకోవలసిన ప్రశ్నయిది. అంజలీ దేవిని తల్లిగాచూడగానే లేచిపోయాను ఓచిత్రం చూస్తూ, తర్వాత కథ అర్థమై పోయి!

ఉద్యోగం చేసుకునే ఆడవాళ్ళూ, సినిమా తారలూ త్వరగా పెళ్ళిళ్ళు చేసుకోరు. కారణం?

ఇద్దరూ సంపాదించేది యింకొకళ్ళ కోసమే. చేసుకుందామన్నా చేసుకో నివ్వరు తొందరగా అయినవాళ్ళు. పోతే వయసొచ్చిన తర్వాత ఏది కావాలో అది సవ్యంగా సాగిపోతు న్నంతకాలం "పెళ్ళి" మీద ధ్యాసపోదు ఆడదానికి. మరీ "ములిగి" పోయిం దన్నప్పుడు ఎలాగూ తప్పదు! నూట యాభై జీతానికి ఉద్యోగంలో చేరిన ఓపేదపిల్ల రెండువందలయాభైరూపా యల యింట్లోకిమారి అర్జంటుగా ఓ 'ఫ్రిజ్'కూడా కొని పారేసిందీమధ్య!

జల్లిపల్లి కృష్ణారావు—గుంటూరు

శర్మగారూ! ఇది కొత్త సంవత్సరం. మరింత హాయిగా బ్రతకాలంటే మంజుల్ని మార్చెయ్యాలి మీరు?

అదంత సాధ్యం కాదు. ఆ మొదళ్ళని మరిపించగలిగేంత లొల్లలాకు మరొ కటేదైనా దొరికితే తప్ప! ఇప్పుడు సినిమాల్లోకి వచ్చే ప్రతి కొత్త పిల్లా రోజుకి పదహేనుగురికి సమాధానం చెప్పవలసిన పరిస్థితిలో పడిపోయింది. నిన్న చూసిన భాగాలు యీరోజు కనబడ్డం లేదు! దురాశకుపోయి వున్నది పోగొట్టుకోమంటారా? అయినా యీమధ్య ట్రైచేశాను మీరు చెప్పి

ఎడిటర్స్ మెయిల్

నట్టు. చుట్టుకొల్తె ముప్ఫయ్ ఎనిమిదంటే నమ్మి మోజుపడి ముచ్చటకు దిగితే — ఖర్మ — మొదళ్ళు ములక్కాడల్లా వున్నాయి!

సంపాదకులందరూ పత్రికలతో సహా తారల మధ్య నించుని వారిచేత చదివిస్తూ ఫొటోలు తీసుకుని వేసుకుంటారు కదా? మీరెందుకు వేసుకోరు?

అంత పిచ్చి నాకు లేదు. నా తృప్తి కోసం నాఆల్బమ్‌లు నా యింట్లోనే దాచుకుంటాను. 'ఫాల్స్'గా తెచ్చుకునే ప్రిస్టేజి పది కాలాలు నిలవదు. నేనూ హీరోనే అన్నధీమా నాకున్నప్పుడు 'పరప్రకాశం' మీద బ్రతికెయ్యడం దేనికి!

సినిమాలు తీసేవాళ్ళనీ సినిమాల్లోచేసే వాళ్ళనీ వ్యంగ్య ధోరణిలో తెగ విమర్శించి పారేసాడు 'మనిషి రోడ్డున పడ్డాడు' దర్శకుడు రమణ్ జీ. మరి తను తీసింది ఏమిటి? ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోగలడా?

రాసేవాడు సహజంగా తీసేంత నేర్పరి అయివుండడు. రాయడం వరకే రాసేవాడిపని. పైనుండి కొట్టుకొట్టు అనచ్చే గాని కొట్టడంలో పనివాడితనం"అది" చేతకాని వాడి కెలా తెలుస్తుంది!!

మందలపు రోశయ్య-బండ్లవారిపాలెం

పొగడుబోతు 100 రోజులని ఒకపత్రికలో చూశాను. మరీ యింత దారుణమా?

చూడ్డం ఏమిటి! ఆడినా ఆశ్చర్యపోను నేను. ఏ చిత్రం నిజాయితీగా నూరు రోజులాడి చస్తోందిప్పుడు! హీరోల మెప్పుకోసం అడ్డమైన గడ్డీకరచి ఎదురిచ్చి నడిపిస్తున్న రోజులివి!! పత్రికవాడికిచ్చిన ప్రకటనబావతు డబ్బు నూటయాభై యివ్వలేని నిర్మాత హీరో మెప్పుకోసం పదివేలు అప్పు తెచ్చి జరిపించేస్తున్నాడు శతదినోత్సవ సభ!

ఆర్వేటి జగదీష్‌గుప్త-కర్నూలు

కొత్తగా సినిమాల్లో చేరాలనుకునే యువతీ యువకులకు మీ సలహా?

సలహాలుపూర్వం. ఇప్పుడక్కర్లేదు. యువకుడు ఏదో ఒక యువతిని వెంట పట్టుకొచ్చెయ్యాలి. ఆమెను అడ్డం పెట్టుకుని వేసెయ్యొచ్చు ఏదో ఒక వేషం. యువతికి మరొకరి సాయం అక్కర్లేదు. ఒక డైరెక్టరుకూ రీళ్ళు చుట్టెయ్యడానికి వస్తున్న పధ్నాలుగురు పార్ట్నర్స్‌కూ ఏకకాలంలో జవాబివ్వ గల ఓపికున్నదైతే చాలు. నిర్మాతలు పెరిగి పోయారు. చిత్రాల సంఖ్య పెరిగిపోయింది. ఉన్న దరిద్రమల్లా సరైన యువతులు దాదాపు కరువైపోవడమే. ఎవరైనా వుంటే వెంటనే ఎక్కించెయ్యండిబండి. వచ్చేస్తున్నాం అని పత్రికల్లో ఓ ప్రకటన యిచ్చి బండెక్కితేమూడండి — రిసీవ్ చేసుకుందుకు ఎన్నికార్లుంటాయో సెంట్రల్ స్టేషన్లో!



జయసుధ గుండెల్లో పుట్టిన గుబులు ఏమిటో పసిగట్టేసి వుంటుంది దీప, దొంగని దొంగే పట్టుకోగలడన్నట్టు ఆడదాని గుట్టు ఆడదే పసిగట్టగలదు. జయసుధ నిగారింపుల ముందు దీప గ్లాస్‌లైటు వెలుగులో దివిటీలా వుంది! యూత్ కూడా అప్పుడప్పుడు కొంత 'అందా'నికి కారణం కాకపోదు!! అన్నపూర్ణావారి "ప్రేమలీలలు"లో ఒక దృశ్యం!

ఉత్తమనటుల్ని ఉత్తమదర్శకుల్ని ఉత్తమ గాధల్నీ ఎన్నుకున్నట్టే ఉత్తమప్రేక్షకుల్ని కూడా గౌరవించ వచ్చుగా?

ఉంటేగదా!!

మొనగాడు 50వరోజూనే నాలుగుకేంద్రాల్లో శతదినోత్సవం జరుపుకుంటుందని ప్రకటించారు. ఎలాసాధ్యం?

పెళ్ళయిన రెండోనెలలోనే "మూడో నెల" అని మొగుడితోనే చెప్పేస్తున్న ఆడవాళ్ళున్న యీకాలంలో అది అసాధ్యమా!!

తనఅవయవాల ఒంపుసొంపుల్ని తెరమీద చూపించడం సహజంగా తనకిష్టంలేదనీ, నిర్మాతల ఒత్తిడివల్లనే అలా చూపించవలసి వస్తోందనీ అంది జయసుధ. నేను చూపించనని ఖచ్చితంగా చెప్పేస్తే నిర్మాతలు ఒప్పుకోరా?

ఒప్పుకుంటారు. కాని ఆమెను ఒదులుకుని మరేమంజులనో వేసేసుకుంటారు! ఏది వున్నవాళ్ళు అది ప్రదర్శించి బ్రతకవలసిన పరిశ్రమయిది. అవయవాలపొంగులు తప్పితే కొంత మందిలో మరి ఇంకేఅర్హతలు వున్నాయిట—నిజంచెప్పండి! వున్నవి వాడుకుంటారు నిర్మాతలు! అది సహజం!!

పద్మాలయా స్టూడియో ఉగాదినాటికి ప్రారంభిస్తానంటున్నాడు కృష్ణ. నమ్మవచ్చునా?

మేటరులేక చస్తున్న పత్రికలకు ఏదో ఒకమేటరు యిచ్చేస్తూంటారు సినిమావాళ్ళు. నేను నమ్మలేను మీరడిగింది!!

(తరువాయి 13 వ పేజీలో)

మాటా-మంతీ

'సోరా'

(అభిమానానికీ ఆరాధనకూ ఓ హద్దుండాలి. వెర్రిగా అభిమానించడం విపరీత పరిణామాలకు దారితీస్తుంది. రంగుటద్దాలు వాస్తవాన్ని మరుగు పరుస్తాయి. చివరికది ఓవిధమైన మనోజాడ్యంగా తయారౌతుంది. దాన్నే 'సోరా' అంటారు—)

"కడపజిల్లా పుచ్చకాయలా నిగనిగలాడిపోతున్నా వేమిటి?"—స్నేహితుడు భాస్కరాన్ని ఆహ్వానిస్తూ అడిగాను.

భాస్కరం నరసారావుపేట పడక్కుర్చీలో అసిజీగా కూర్చున్నాడు.

"చూడు భాయీ; అర్జంటుగా నాకోపది పంక్తుల కవిత్వం రాసి ఇచ్చెయ్యాలి"—అన్నాడు.

"గూడెం సంతకు వెళ్ళేవాడిలా ఏమిటా హడావిడి?" అంటూ ఓసిగరెట్టు అందించాను.

"ఎవరిమీద?—ఏమిటి కథ?"అన్నాను

"అదంతా చెప్పటానికి నాకు తీరుబడి లేదు. రేపే యిరవై ఎనిమిది. కళామతల్లి కడుపు పండినరోజు"—కళ్ళల్లోవెలుగులు నింపుకుంటూ అన్నాడు భాస్కరం.

"ఇంకేం! మిగతా ఎనిమిదిపంక్తులూ నువ్వే యీడ్చెయ్"అన్నాను—సందర్భం అర్థం అయిందినాకు!

"బాబ్బాబు! పొరబాటున చెప్పేశాను కవిత్వం నీఉనికి మరచిపోయి. నీసాటి రాగలమా నాబుజ్జీ—నువ్వేరాయాలి"—అన్నాడు భాస్కరం ప్రాధేయపడుతూ.

"భాస్కరం! మాట్లాడకు! ఆవేశం వస్తోంది నాకు"—

"వెళ్తున్నావా—మూడ్‌లోకి —వెళ్ళు —పదినిమిషాల్లో వచ్చెయ్, పదిపంక్తులు రాసి నాకిచ్చెయ్!" అన్నాడు భాస్కరం హుంషారుగా.

"ఇంతకీ ఏమని రాయమంటావ్?"

కదిలిపోయాడు భాస్కరం భావావేశంతో "ఏమనా? ఎంత రాస్తే తనివి తీరుతుంది? అడయారు మర్రిచెట్టు లాటివాడాయన. నటనకు మారుపేరు, మంచికి కూకటివేరు...."—

"భాస్కరం! బాగుందిగాని—యీ వాక్యం ఎక్కడ కొట్టుకొచ్చావ్?"—

"ఏం? అంత్యప్రాస బాగానేపడిందే"—అన్నాడు భాస్కరం బెరుగ్గా.

"నాయనా! భాస్కరం...."—ఏదో చెప్పాలనుకున్నా.

(తరువాయి 14 వ పేజీలో)

విపరీతమైన ప్రేమాభిమానాలు ప్రదర్శిస్తున్న పాఠకలోకానికీ ఏజంట్లకూ కాగడా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు

నిప్పు రవ్వలు

చాణుక్యచంద్రగుప్త, కర్ణ తీసిన యీ ఆరు మాసాల్లోనూ వీటిని మానుకుని రామారావుగారు బయటి చిత్రాల్లో నటించి వుంటేఎలాలేదన్నాపదిహేనుయిరవైలక్షలు సంపాదించుకునేవారు. ఈరెండు చిత్రాల్లో 'సొంతం' ఎంతోపెట్టగా— రేపులాభిస్తే వచ్చేలాభాలు తను బయటి చిత్రాల్లో పని చేస్తే వచ్చే ఆర్జనకు సరిపోవు. మరి ఎందుకీ రిస్కు?—అదేతృష్ణ! కళాతృష్ణ!! ఈకళాతృష్ణలోరామారావుకు బయటిచిత్రాల నుంచి రావలసిన ఆర్జన పోవడమేకాదు. ఆయనతో చిత్రాలు తీసుకోవాలనుకున్న అయిదారుగురు నిర్మాతలుకూడా నష్టపోయినట్టేగదా! ఈఅయిదారుగురు నిర్మాతలూ చిత్రాలు తీసుకోలేకపోయారంటే ఎంతమందికళాకారులకూ. టెక్నిషియన్లకూ పుడ్ పోయినట్టు!!

కళాతృష్ణతోబాటు కళాకారులు పరిశ్రమలోని పలువురి బ్రతుకుల్ని గురించి కూడా ఆలోచించగలిగితే ఎంత బాగుంటుంది? ఇంతింత పెద్ద చిత్రాల్లో పెట్టుబళ్ళు విపరీతంగా పెట్టేవాళ్ళు నిజానికాడబ్బునుఎంత మంది నిర్మాతలకు సర్దుబాటు చేసివుండేవారు? ఇలాంటి భారీచిత్రాలవల్లకొంతకాలం పరిశ్రమ డబ్బుకూడా బ్లాకు అయిపోయి వట్టేగదా!!

* * *

కర్ణ చాణుక్యచంద్రగుప్తల్లాగే కురుక్షేత్రంకూడా. యాభై మూడులక్షలు ఖర్చయింది. మొత్తం అన్ని ఏరియాలూ అమ్మి పారేస్తే వచ్చింది ఆ యాభై మూడులక్షలే! నిర్మాతలకు శ్రమమాత్రమే మిగిలింది. కృష్ణకూ విజయనిర్మలకూ యిత్యాదులకు పడ్డశ్రమకు 'పారితోషికం' కూడ మిగల్లేదు! మరి ఎందుకు తీసినట్టు యింత భారీ చిత్రం తెలుగు మార్కెట్టుకున్న పరిధిని కూడా మరచిపోయి!? కాగా యిది కూడా ఒకకళాతృష్ణే! ఏఒక్కపిక్చర్లోనో "బ్లాక్" అయిన యీ యాభైమూడు లక్షలతోనూ అరడజను మంచి కలర్ చిత్రాలుగాని పది బ్లాక్ అండ్ వైట్ చిత్రాలుగాని బైటపడి వుండేవి! రెండుమూడు వందలమంది టెక్నీషియన్లూ రెండుమూడు వందలమంది జూనియర్ ఆర్టిస్టులూ బ్రతికేవారు! ఇంత ధనమాంద్యం ఏర్పడివుండేదికాదు పరిశ్రమలో ఏదో బ్రహ్మాండంగా చేస్యెయాలన్న తపనా దిగ్దంతులుగా పేరుగడించాలన్న కండూతీ సహజంగావుంటుంది కొందర్లో! యీకండూతిని ఆపలేం. ఎలాజరిగేదిఅలా జరిగిపోక తప్పదు!!

* * *

పోటీకాదని ఎవరన్నా కర్ణకీ, కురుక్షేత్రానికీమధ్య కురుక్షేత్రమంత పోటీ వుందన్నది నిజం.రామారావుగారు నాగేశ్వర్రావు వంటి నటుడితో వేసుకునివుంటే బాగుండేదిపోటీ. కృష్ణతో పోటీ అన్నది అంతటివ్యక్తికి ఏర్పడవలసిందికాదు. "కర్ణ" విజయం సాధిస్తే కృష్ణ ప్రతిష్టకు ముప్పురాదు.కర్ణకంటె కురుక్షేత్రం విజయం సాధించిందా రామారావుకు తలనొప్పేగదా! కురుక్షేత్రం అఖండ విజయం సాదించనక్కర్లేదు— ఓమాదిరివిజయాన్ని పాధించినా కృష్ణ ధన్యుడే!రామారావుతో పోటీపడినిలబడ్డాడు అనిపించుకుంటాడు! ఇదీపేరుకాదు రామారావుకు! ఇది రామారావుకు తెలియనిదికాదు. పోటీ వచ్చేసింది — అంతే!జయాపజయాలు దైవాధీనాలు. కళాతృష్ణలో కాగలదాన్ని కూడా అంగీకరించడానికీ భరించడానికీ కూడా సిద్ధపడవలసిందేగామరి!

కాగడా

ప్రకటన రేట్లు

పూర్తిపేజీ.... 800 రూ.లు

అర్ధపేజీ.... 400 రూ.లు

పావుపేజీ.... 200 రూ.లు


కాలంసెంటీమీటరు.... 6-75 రూ.లు

కాగడా

ఇంతవరకూ డిపాజిట్లు కట్టని ఏజంట్లు యీసంచిక చేరిన తక్షణం కాపీకి 2రూ.లు చొప్పున డిపాజిట్లు కట్టాలి. డిపాజిట్స్ లేని ఏజన్సీలు పెర్మనెంట్ ఏజన్సీలుగా పరగణింపబడవు. సంచిక చేరినతక్షణం తదుపరి సంచిక కాపీలకు పైకం పంపాలి ఏజంట్లు. ఆలస్యంగా చేరే ఆర్డర్లకు ఆసంచికకాపీలు లభ్యంకాకపోవచ్చు. వెంటవెంటనే పైకం పంపమని ప్రతి సంచికకూఏజంట్లకుఉత్తరాలు వ్రాయడం యికముందు జరగదు. వెంటవెంటనే పైకం చేరకపోతే కాపీలు నిలుపు చేస్తాము.

సం॥ చందా 24రూ. లు. అర్ధసం॥ చందా 12 రూ.లు. అంతకు తక్కువ కాలానికి చందా స్వీకరించము. ఎక్కువ కాపీలు కావలసినవారు వారంరోజులు ముందుగా తెలపాలి. అన్‌సోల్డ్స్ ఎట్టిపరిస్థితిలోనూ అంగీకరించము.

సర్క్యులేషన్ మేనేజర్-కాగడా


కృష్ణ సమర్పించు
MADHAVEE PADMALAYA
మాధవీ పద్మాలయా కంబైన్స్
కురుక్షేత్రము
కలర్ & సినిమాస్కోప్
నిర్మాత: ఎ.యస్.ఆర్. ఆంజనేయులు
దర్శకత్వం: కె. కామేశ్వరరావు B.A.



ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి యిటీవల మద్రాసుకు విచ్చేసిన సందర్భంగా తెలుగు ఫిలిం ప్రెస్ క్లబ్‌వారు విందిచ్చిన సందర్భంలో తీసిన ఫొటో. శ్రీమతి రాజ్యం సిన్హా, శ్రీయుతులు పి. పుల్లయ్య, డి. వి. ఎస్. రాజు, సభాధ్యక్షులు విద్వాన్ విశ్వం పేకేటి శివరాం ప్రభృతుల్నికూడా చూడచ్చు యిక్కడ. శ్రీ పుల్లయ్యగారికీ శ్రీ డి.వి.ఎస్. రాజుకూ మధ్యనిలబడ్డ మనిషే మీ కాగడా శర్మ! శ్రీమతి సిన్హాకు సరిగ్గా వెనుక నిలబడ్డ వ్యక్తే డాక్టర్! హమ్మయ్య—ఇన్నాళ్ళకుకదూ చూశారు శర్మని!!

తారలసెక్సు జీవితాలు

(2 వ పేజీ తరువాయి)

శరీరానికి ఆరోగ్యకరమైన పుష్టినిచ్చే ఆహారమెంత అవసరమో—ఆశరీరపు ఆరోగ్యాన్ని సర్వదా కాపాడగలిగినసుఖం కూడా అంతే అవసరం. డబ్బుకోసం వయస్సు మీరినవారితో వ్యవహరించే ఆడది త్వరలో ముసలిది కావడం, పేరు ప్రఖ్యాతుల్ని అడ్డంపెట్టుకుని తమకన్న చిన్న పిల్లలతో శృంగారం సాగించే మగవాళ్ళు సర్వదా పడుచుదనాన్ని ప్రదర్శిస్తుండడం మనం చూస్తూనే వున్నాం. మగవాడికైనా ఆడదానికైనా కావలసింది కేవలం తిండే కాదు. కేవలండబ్బుకాదు. యౌవనాన్ని కాపాడగలిగిన "సుఖం" అన్నిటికంటె ముఖ్యం! సుఖం పేరుతో వయస్సుల తారతమ్యాలూ అభిరుచులహద్దులూ దాటితే యౌవనంగాని నిగనిగలుగాని అట్టేకాలం నిలవ్వు. వయస్సువచ్చి, కోరికలు పుట్టాక జరగవలసింది జరక్కపోతే అదికూడా ఆరోగ్య వినాశనహేతువే.

నటీనటులకు మూడుపూటలా జ్యూసూ పెట్టెలనిండా డబ్బేకాదు కావలసింది. అంతరాంతరాల్లోని ఆత్మకోరే కోరికల్ని హద్దుల్లో అభిరుచులకనుగుణంగా తీర్చుకోగలిగితే యౌవనం అంత తొందరగా వదలదు. మొన్నటి తార నూటయాభై కిలోల బరువు తూగడం, నిన్నటి తార మరీ బక్కచిక్కి ఎండిపోయి అరవై కిలోల్లోకి దిగజారి పోవడం యిటీవల అధికంగా చూస్తున్నాం. కొందరు "సుఖం" కోసం వెతికి పోతున్నారు. మరికొందరు 'కుళ్ళు పళ్ళు' తినేస్తున్నారు అతి కక్కుర్తిగా—పైకి రావడానికీ పైపైన నిలబడడానికీ గత్యంతరం లేదన్నట్టుగా, వ్యక్తిత్వాలూ కోరికలూ వయస్సులూ విగ్రహాలూ తమవి కాదన్నట్టుగా బతికే బ్రతుకులో 'యౌవనం' కలకాలం నిలబడదు. అతి త్వరలో యిగిరి—ఎండి—శిథిలమై పోతుంది—ప్రపంచ ప్రఖ్యాతిపొందిన డాక్టర్లు అనేకసార్లు అనేక పత్రికల్లో యిచ్చిన హెచ్చరికల ఆధారంగా రచనల ఆధారంగా యీ రచన సాగింది. 'కాగడా శర్మ' ఎప్పుడూ యిలాగే రాస్తాడన్నది సాధారణంగా ఓ నమ్మకం తారల్లో. అది మానేసి సైంటిఫిక్‌గా అర్థం చేసుకోవాలి!

సమీక్ష

కర్ణుడిమీద 'కోరిక' వెలిబుచ్చిన ద్రౌపదీ, ద్రౌపది 'కోరిక'ను కర్ణుడికి తెలియజెప్పిన కృష్ణుండూ, మర్డరయిపోయినట్టు నిర్జన ప్రదేశంలో నిక్కృష్టపుచావుచచ్చిన కర్ణుడూ హైలైట్స్ కర్ణలో: మరచిపోలేం సుయోధన పాత్రను:

దానవీరశూరకర్ణలో శ్రీ రామారావు పడ్డ శ్రమా కృషీ కనిపిస్తోంది తప్ప ఆశించిన థ్రిల్లు అంతగా కనిపించలేదు అనేక ఘట్టాల్లో. ఆయన నటించిన మూడు పాత్రల్లోనూ దుర్యోధనుడి పాత్రకు ఫస్టు మార్కులు యివ్వచ్చు. అనూహ్యంగా అనన్యంగా నటించారు. అక్కడక్కడ భాషలో యాస కొంచెం తగ్గించి వుంటే ఆపాత్రకు మరింత డిగ్నిటీ సమకూడి వుండేది. నిజం చెప్పాలంటే యీ దుర్యోధనపాత్ర ఆయన గతంలో నటించిన దుర్యోధన పాత్రలన్నిటినీ అధిగమించింది రసదృష్టిలో. టైటిల్‌రోల్‌గా నిలబడవలసిన దానవీరశూరకర్ణుడు ద్వితీయ శ్రేణిలో నిలబడ్డాడు. పాత్ర రూపకల్పన అత్యున్నతంగా వున్నా ఆపాత్రకదలో సాధించింది చాలా తక్కువగా కనబడుతుంది. ఫలానా ఫలానా చోట్ల కర్ణుడి వీర విక్రమ విశ్వరూపాన్ని చూడగలం అని మనం ఆశించిన చోటల్లా ఆశ నిరాశే అవుతుంది. శాపోపహతుడనన్న ఆవేదనా అందునుంచి పుట్టే నిస్తేజం అడుగడుగునా కనిపించాయి. యీ పాత్రలో యీనిస్తేజతా నిర్వీర్యతా తొంగి చూస్తున్నాయని శ్రీ రామారావు అనుకుని చేసి వుండక పోవచ్చు గాని —రిజల్టు అదే! తన నుంచి తన స్వామి (దుర్యోధనుడు) ఏది ఆశించాడో వాటన్నిటికీ వ్యతిరేకంగానే ప్రవర్తిస్తాడు అడిగినవాళ్ళకందరికీ అడిగిన వరాలూ దానాలూ యిచ్చేసి! అయితే యీ ఘట్టాలన్నీ ఆ పాత్రకు చెందిన భారత ఘట్టాలే గనుక ప్రత్యేకించి విమర్శించడం సబబుకాదు. భీష్ముడు తనను అర్ధరథుడుగా నిర్ణయించిన సందర్భంలో తప్ప కర్ణుడినుంచి మరెక్కడా ఆశించిన రక్తి ఏర్పడలేదు, యుద్ధరంగంలో కర్ణుడు రథంమీద కూర్చుని వుండగానే, శౌర్య పరాక్రమాల్ని యింకా ప్రదర్శించకుండానే, అర్జునుడు కృష్ణుడితో "పట్టపగటింటి భానుని పగిది" కనిపిస్తున్నాడు వెనక్కి పోదాం అనడం హాస్యాస్పదంగా వుంది. భీష్ముని మీదకు కృష్ణుడు బండి చక్రం పుచ్చుకుని లంఘించడం మరింత హాస్యాస్పదంగా వుంది. చివరికి అదే బండి చక్రం అభిమన్యుడికికూడా ఉపయోగపడుతుంది! దుర్యోధనుడు శకుని ద్వారా మందు మదవతుల్ని అప్పగించి శల్యుణ్ణివశం చేసుకోవడం (నిజమేకావచ్చు) చాలాచీప్‌గా వుంది. భారత గాథలో ఒక పర్వానికి నాయకుడైనశల్యుడు ముక్కామల చేతుల్లో ఖూనీ అయిపోయాడు. శకునిగా ధూళిపాళ ఒక్కడు 'భళా' అనిపించుకున్నాడు. కృష్ణుడుగా రామారావు ఆపాత్రలో గతంలో తెచ్చుకున్న గొప్పపేరు యీసారి పోగొట్టుకున్నారంటే అతిశయోక్తి కాదు. కౌరవుల కేంపులో శకుని ఎలాకనిపిస్తాడో పాండవుల కేంపులో కృష్ణుడు కూడా అలాగే ప్రవర్తిస్తాడు! "సమస్తమేదినీ వలయాన్ని" తనకే పరిపాలించాలని వుందన్న నిజాన్ని ఒకచోట కక్కిన ధర్మరాజు కృష్ణుణ్ణి సంధి సంప్రదింపులకు పంపడంకూడా ఆశ్చర్యంగానే వుంటుంది మరి! తనకు కర్ణుడిమీదకూడా "కోరిక" వుందని ద్రౌపది ఒప్పుకున్న విధానం (నిజమో అబద్ధమోగాని) చాలా హేయంగా వుంది. చిత్రంలో మనం చూసింది మహాభారత రణరంగంకాదు. పంటకాలవల దగ్గర అటో వందమందీ యిటో వందమందీ దొమ్మీ చేసుకున్నట్టుగావుంది. రాగా పోగా ఎక్‌స్ట్రాగా నాలుగేనుగులూ పాతిక గుర్రాలూ కనిపిస్తాయి పదే పదే అవే అటూ యిటూ పోతూ! భీముడుగా సత్యనారాయణ ఫరవాలేదుగాని అర్జునుడుగా హరికృష్ణను చూసి 'అయ్యో! రామ!' అనుకోకుండా వుండలేం! అభిమన్యుడుగా బాలకృష్ణ కాస్త మెరుగు. కాని దొమ్మీలో చచ్చిపోయినట్టుచచ్చిపోయాడేగాని శస్త్రాస్త్ర విద్యలు భీభత్సంగా ప్రదర్శించి కాదు! పాపం, కర్ణుడు కూడా అంత మహారణరంగంలోనూ "నిర్జన ప్రదేశంలో దారిదోపిడీకీ దుర్మార్గానికీ గురై చచ్చినట్లు చస్తాడే తప్ప అక్కడ రణరంగ వాతావరణం కనబడదు. ఆఘట్టం కేవలం 'మర్డర్'గానేమిగిలిపోతుందిమనదృష్టిలో! అడుగడుగునా దుర్యోధనుడు కర్ణుణ్ణి "హితుడా" అని పిలవడం, కర్ణుడు దుర్యోధనుణ్ణి మరీ బానిసమాదిరి "దాతా" అని సంబోధించడం రసజ్ఞులకు ఎబ్బెట్టుగానే కనిపిస్తుంది. దుర్యోధనుడికి వున్నన్ని అతి చక్కని భీషణ సంభాషణలు కర్ణుడికి కూడా పలుచోట్ల పడివుంటే—ఆస్థాయి శౌర్యపరాక్రమాల్ని సమున్నంనగా ప్రదర్శించివుంటే ఆ పాత్రకు కొంత జీవం ఏర్పడి వుండేది. చిత్రం ముగింపుకు రాబోయే ముందు "ఇప్పటికే పెరిగిపోయింది లెంక్తు, ఎంత తొందరగా ముగిద్దామా" అన్న ధోరణి కనిపిస్తుంది. పద్యాలు కొన్ని పసందుగా వున్నాయి. కొన్ని డల్ కొట్టాయి. దాన వీర శూర కర్ణ చూసి బయటకు వచ్చాక మన మస్తిష్కంలో కర్ణుడు మిగలడు—దుర్యోధనుడు మాత్రమే నిలబడతాడు!

భీషణ యుద్ధరంగమూ, శస్త్రాస్త్ర ప్రయోగాల్లో ధరణీచక్రముదిర్దిరం దిరిగడాలూ, దిగ్దంతుల్బెదరడాలూ విశీర్ణశ్రవఃకుహరమైన ధ్వనులూ బహుళోద్యత్ప్రశయాని లక్షుభిత శుంభత్పుష్కలావర్త గర్జనలూ ఏమీలేవు యీకర్ణలో!! ఇవి సాధించలేనప్పుడు యిలాటి కథలు తియ్యడంలో అర్థం వుండదు! నాటకాలకూ సినిమాలకూ వుండే తేడాను దృష్టిలో పెట్టుకోగలిగితే, సినిమాల్ని నాటకాల ధోరణిలో తియ్యలేరు రామారావువంటి విజ్ఞులు!

ఎడిటర్స్ మెయిల్

(8 వ పేజీ తరువాయి)

ఆర్. రాజు—విశాఖ

గాలికొట్టిన బుడగలా మరీవూరిపోతోంది మంజుల. కాస్త సలహా చెప్పకూడదూ?

కొంతమందికి ఊరడమే అందం. ఊరిన కొద్దీ నిగారింపు పెరుగుతుంది. మంజుల కున్నది ఒళ్ళూ నిగారింపూ మాత్రమే. అది కాస్తాపోతే మరో కాంచన అయి కూర్చుంటుంది. పొట్టపెరగనంతవరకూ ఏది ఎంత పెరిగినా అందగత్తెలే మంజులా కె. ఆర్. విజయా. అది పెరిగిందా అంతే సంగతులు!

టి. సుధీర్—తాడేపల్లిగూడెం

పెళ్ళయిన ఆడదానికి మంగళసూత్రమూ మట్టెలూ ఆనవాళ్ళు. మరి పెళ్ళయిన మగాడికి?

దిగులూ చింతా అప్పులూ బాధలూ కాస్తకాస్త పెరిగి గీసుకుందుకు తీరు బడి లేని గెడ్డమూ!

ఎస్.ఎస్.ప్రకాశ్ రెడ్డి—హైద్రాబాద్

సినిమాలో శోభనానికీ నిజజీవితంలో శోభ నానికీ తేడా ఏమిటి?

సినిమాల్లో శోభనానికి ప్రిపేర్ కావడం కోసం అన్నట్టుగా ముందో పాట పాడుకుంటారు. ఆతర్వాత ఓపికొస్తే సరేసరి—లేదా సీను ఫేడౌట్ చేసేస్తారు. నిజజీవితంలో శోభనానికి ప్రిపరేషన్ అక్కర్లేదు. తలుపులు మూతబడితే చాలు కలియబడిపోతారు పాము ముంగిసల్లా కరిచేసుకుంటూ!!

పి. హరిగోపాలరావు—విజయవాడ

ఎదురులేనిమనిషిలో రామారావు కళ్ళు మూసుకుని తెగరుద్దేశారు వాణిశ్రీని. కళ్ళు తెరుచుకుని రుద్దితే యింకాఎంతగొప్పగా రుద్దేవారోఅని చమత్కరించారు అక్కినేని ఒక శతదినోత్సవసభలో. అలాగే మరో శతదినోత్సవసభలో జయప్రదను గురించి చమత్కరిస్తూ "ఎంతబరువైనా మొయ్య గలదు" అన్నారు. అక్కినేనిభాషకూ మీ భాషకూ తేడా?

అది హీరోభాష. ఆభాషలో వుండే రుద్దుడును అంతరాంతరాల్లోకి తీసేసు కుని ఆనందించేస్తూవుంటారు అభిమానులు. మనది పాత్రికేయుడిభాష. భావంఒకటే అయినా భరించలేరు కొంతమంది! పాతివ్రత్యమన్నదీ పవిత్రతన్నదీ యింకెక్కడ ప్రదర్శించగలరు పాపం మన దగ్గర తప్పితే!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

ఈజయప్రదలకంటే జయసుధలకంటే ఏమంత తీసిపోయింది జమున? ఎందుకు నిర్మాతలు అంతమంచి నటిని వదులు కుంటున్నారు?



జుట్టు మెడ చెక్కిళ్ళు అన్నవి లొంగదీసుకో గలిగితే అంతవరకూ ఒద్దు వద్దంటున్న ఆడదికూడా క్రమంగా దారిలోపడక తప్పదు. అక్కడి మగవాడి స్పర్శ అణువణువునా వేడి పుట్టించేస్తుంది ఆడదానిలో. "దేవుడున్నాడు జాగ్రత్తలో" సుచిత్రమీద ఆ బాపతు ట్రిక్కులు ఉపయోగించేసి వుంటాడు రంగనాధ్ – పూర్తిగా లొంగిపోయింది తను కూడా ఓ చెయ్యి పారేసి!!

"మంచి"కి స్థానం చచ్చిన పరిశ్రమ యిప్పుడిది. ఓహోటల్లో పడుకో బెట్టుకుని ఫీల్డులో ఎలాపైకిరావాలో చెప్పేశాడొకడు గంటలతరబడి ఓ పిల్లకు! మనిషి సన్నమైపోయినా డాక్టర్ బాలకృష్ణదగ్గరకు రెండుపూటలూ వచ్చేస్తున్నా పిక్చర్లుమాత్రం సంపా దించింది పది! జమునలాంటి వాళ్ళీ కాంపిటీషన్‌కు తట్టుకోలేరు. అవసర మైతే తలుపులువేసుకుని తిండిమానేసి పడుకుంటారే తప్ప!!

నాఊహలో జయసుధ మీద శ్రీనివాస్ కంటె మీకే ఎక్కువభిమానం! ఏమంటారు?

అభిమానముందని కొందరే వెంట బడి చెప్పుకోగలరు. రెండుచోట్ల రెండుసార్లు కలిసినా మూడోసారి మళ్ళీ కలిసినప్పుడు మనం ఎవరో చెప్పుకోవలసిందే యీకాలపు పిల్లకి! శ్రీనివాస్ అభిమానంలో బిజినెస్ వుంది. మనఅభిమానానికి అర్థంలేదు!!

మీరన్నట్టు శృంగారఘట్టాల్లో జీళ్ళపాకం పండించగల ప్రతిభ రోజారమణికేవుంది. వయస్సులో అంతకంటె ఆరితేరినవాళ్ళు కూడా ఆపంట అంతగా పండించలేక పోవడానికి కారణం?

ఇలా పండిస్తే యిది జీళ్ళపాకంలా సాగుతుందని నిజంగా రోజారమణికి తెలియక పోయివుండచ్చు. ఇలా పండించాలి. ఇదే పట్టు అన్ననటన ఆమెకు అతికొద్ది కాలంలో సాధనలో (రిహార్సిల్స్) అలవడివుండాలి. తక్కిన తారలు శృంగారఘట్టాల్లోసాధారణంగా నటించి చక్కావస్తారేతప్ప దాని క్కూడా పాతాలుంటాయన్నదీ నేర్పు గలవారుంటారన్నదీ తెలియదు. నేర్చు కున్నా (పొరపాటున) మర్నాడే మరిచి పోతారు మందుతాగి ఏం మాట్లాడిందీ మర్నాటికి గుర్తుండనట్టు!!

ఓచిత్రంలో హీరో లంగాకూడా లాగేసి తుప్పలచాటున వాటేసుకుని ఏదో చేసే స్తుంటే ముఖం అటు తిప్పుతూ యిటు తిప్పుతూ జుట్టు చెదిరిపోతుంటే రోజా రమణి చూపిన శృంగార మర్మాలకు చెందిన అభినయాన్ని చూశాను. అప్ప ట్నుంచీ నాకు రోజారమణిని పెళ్ళాడాలని వుంది. మీ సలహా?

మీకు ఓపికవుండాలేగాని అంతశృంగా రమూ యింట్లో పనిపిల్లనుంచికూడా కక్కించవచ్చు. వుండవలసింది మనకో వుండాలిగాని రోజారమణికో వుండదు. హాయిగా ఫ్రెష్‌గా ఓపిల్లని పెళ్ళాడి ఆమెకివ్వండి అస్వర్గాన్ని! ఊహలు పెంచుకుని అసల్ది నీరసపడే పాడు బుద్ధులు మానెయ్యండి!

పొడుగ్గా నాజూగ్గా అందంగా ఉండేపిల్లతో సరదాలకూ, పొట్టిగా గూటంలా బలంగా బలిష్టంగా అందంగా కనిపించే పిల్లతో సరదాలకూ తేడా ఏమిటి?

మొదటిది తొందరగా కరిగిపోతుంది. సులువుగా స్వాధీనమై పోతుంది. ఏ కొంత శ్రమ పెట్టినా 'యింతే చాలు' అన్నట్టు తృప్తి పడిపోతుంది. మన్ననా మర్యాదా యిస్తుంది. ఎంతో కొంత ప్రేమిస్తుందేమోకూడా! కాస్త సిగ్గు కూడా సహజం ఆపొడుగునుబట్టి! మీరు చెప్పిన బలిష్టంగా బలంగావుండే గూటం అన్నదీ—దాని ధోరణన్నదీ వేరు నా అనుభవాన్ని బట్టి! లేటుగా దార్లోపడుతుంది, పడ్డతర్వాత కృష్ణుడు అర్జునుడి రథాన్నిలాగించేసినట్టు లాగిం చేస్తుందిబండి వద్దుమొర్రో యింత స్పీడంటున్నా చెవిలోకి ఎక్కించు కోకుండా. పొరపాటున మనం త్వర లోనే కళ్ళుతేలేశామా ప్రళయకాళిలా విజృంభించి మళ్ళీ పది నిమిషాల్లో రెడీ చేసేసుకుని మొర్రో కుయ్యో అని పించి పారేస్తుంది 'ఛీ! నోర్ముయ్' అంటూ! ఒకరోజు పడ్డానా అవస్థ— అప్పటికీయిప్పటికీ ఎదురొస్తోందంటే చాలు పక్కసందులోకి పారిపోక తప్పడంలేదు! తెలుగులో సామెతే వుందిగా "పొట్టిదాని గట్టితనం పట్టి మంచమెక్కి చూడు" అని!!

దుశ్శాసనుడు ఎంతసేపులాగినా అంతు లేనంత చీర యిచ్చాడు శ్రీకృష్ణుడు ద్రౌపదికి! అంతచీర ఎలా సాధ్యం? ఎలా నమ్మమంటారు?

చిన్నప్పుడు స్నానంచేస్తున్న గోపికల చీరలన్నీ ఎత్తుకుపోయాడుగా—కలిపి కుట్టించేసి వుంటాడు సమయానికి! అలా జరుగుతుందని ముందుగానే వూహించి వేసేసి పంపించి వుంటాడు దర్బారుకి ద్రౌపదిని!!

దుర్యోధనుడికి అంత మిత్రుడైన కర్ణుడు తమ అన్నగారు అని పాండవులకి తెలిస్తే అంత యుద్ధం చేసి అన్ని అక్రమాలుచేసే వారా రాజ్యంకోసం?

తెలియక పోబట్టే అది కథ అయింది. తెలిసివుంటే కుంతి బదులు ద్రౌపదే వెళ్ళివుండేది ఓ వెన్నెలరాత్రి "నువ్వూ పాండవుడివేగదా నా బ్రతుకేమిటని"!

ద్రౌపది పాండవుల్ని అయిదుగుర్నీ పెళ్ళా డింది. మరి దుర్యోధనుడి భార్య కౌరవులు నూర్గురినీ ఎందుకు పెళ్ళాడలేదు? ఆ సాంప్రదాయంలో అది తప్పుకాదుగా?

ఆరుగురు కలిసి ఒక అమ్మాయిని తెచ్చుకున్నారు దాసరిగారి "భారతంలో ఒక అమ్మాయి"లో! ఎడ్వాన్స్ పుచ్చు కుని వచ్చిన ఓపిల్ల ఆఫ్టారిల్ యిద్దర్ని చూసి ముఖంమీద కొట్టి చక్కా పోయింది సిగ్గులేదా అంటూ! సిగ్గన్నదీ సంఖ్యన్నసే యిష్టాయిష్టాలమీద ఆధా రపడి ప్రదర్శిస్తుంది ఆడదెప్పుడూ!

ఎడిటర్స్ మెయిల్

పద్మప్రియ దాసరిని ధిక్కరించిందా? ఏం చూసుకుని?!

అది ఆడకూడదు మనం. ఆడది ధిక్కరించిందంటే మనలో లోపం ఏదో గట్టిదే వుండి వుండాలి! 'ఏం చూసుకుని' అంటారేమిటి! అంత ఖర్మేమిటామెకు! ఏం లేదుగనుక చూసుకుందుకు!!

విజానికి మంచే జరిగింది. పద్మప్రియ కంటె శ్రీవిద్య శతవిధాల మెరుగు. దాసరి అదృష్టవంతుడు. తూర్పుపడమర తర్వాత ప్రేక్షకులు శ్రీవిద్యను మరచిపోలేక పోతున్నారు. ఏమంటారు?

నేను చూడలేదా చిత్రం. ఒక మాటతో మాత్రం ఏకీభవిస్తాను. దాసరి అదృష్టవంతుడు. పరిశ్రమలో యింతమంది "శ్రేయోభిలాషులు" పెరిగిపోయిన తర్వాతకూడా అభిమన్య కుమారుడిలా పెనగులాడుతున్నాడు పది చిత్రాలు గుప్పిట్లో పెట్టుకుని! గతసంచికలో దాసర్ని గురించి నాలుగు వాక్యాలు రాశానో లేదో పాతిక థ్రెటనింగ్ ఫోన్ కాల్స్ వచ్చాయి నాకుఆయన 'శ్రేయోభిలాషుల'నుంచి! నన్ను ఆయన మీదకు ఎంతగా రెచ్చగొడితే అంతగా అతను అతిత్వరలో పతనమౌతాడన్న ఆ 'శ్రేయోభిలాషుల' ఆశలకు నిప్పంటించాను యీసంచికలో! అర్థం చేసుకోగలరు దాసరి యిప్పటికైనా!!

అన్నపూర్ణావారి చిత్రాలకు పన్నెండింటికి దర్శకత్వం వహించారుఆదుర్తి. నిజమే. అన్ని చిత్రాలకు పనిచేయించుకున్న అన్నపూర్ణావారికిగాని అక్కినేనికిగాని కనీస కృతజ్ఞతకూడా లేదు ఆదుర్తి మీద. అదీ నిజమే. తనను తొలిసారిగా తెరకు పరిచయం చేశాడన్న కృతజ్ఞతతో యిప్పుడు కృష్ణ 'ఆదుర్తి చిత్ర' అన్నది నెలకొల్పి ఆకుటుంబానికిసహకరిస్తున్నాడు. హేట్సాఫ్! కావి కృష్ణ అంత కృతజ్ఞుడైతే ఆ నాడు అంత భీభత్సంలో పడిపోయిన రోజుల్లో మీరేగానసహకరించారు వెనుక నిలబడి! కృష్ణ అభివృద్ధిలో భాగం అనదగ్గ కె. ఎస్. ఆర్. దాసు మాటేమిటి? పత్రికను మరొకరికి అమ్మేసుకోవలసిన పరిస్థితి మీకు ఏర్పడ్డా యింకా కృష్ణ భజనేనా? సిగ్గులేదూ?!

చాలామంది రాశారు యిలా! అయామ్ వెరీసారీ! నేను పత్రిక అమ్మేసుకోలేదు. నేనే మేజర్‌పార్ట్నర్ని. ప్రింటర్‌కు బాధ్యత అప్పగించాను. అంతే. నా చేతిలో డబ్బుంటే తెల్లారేప్పటికి ఆఖరు—రేపు పత్రిక గోవిందా! అందుకని అలాచేశాను. ఇప్పుడు ఆ డబ్బు పత్రికకే ఉపయోగపడుతోంది. రెగ్యులర్‌గా వస్తోంది. ఆనందించాలి మీరు! కృష్ణ కాదు, మరొకరే కాదు—ఎవరూ విశ్వాసహీనులు కారు, కాలేరు—మనకంటూ మనిషికుండవలసిన బుద్ధుంటే. ఇది ఒకరూపాయి పత్రిక. ఇండియాలో యింతవెలగల మరో పత్రికలేదు యింతతక్కువ పేజీలతో. కృష్ణ గర్విస్తున్నాడు నన్ను చూసీ నా పత్రికను చూసీ. అలాగే దాసుకి కూడా పని తక్కువేమీలేదిప్పుడు మీ వూహతప్ప!!



ఎత్తులూరే కొత్తపిల్ల యింటికొచ్చినప్పుడూ మగవాడుమంచివెడ్డలు విచారిస్తున్నప్పుడూ సర్వసహజంగా యిల్లాలన్నదానికా చూపు వచ్చేస్తుంది. తను పెంటచ్చిలా తయారయిన కొద్దీ ఫాషన్‌గా తయారై వచ్చే ప్రతిపిల్లనూ అనుమానిస్తూనే వుంటుంది ఆడది. ఆ పెళ్ళాం చేతిలో బిందిని నేలకేసి కొడుతుందో వాళ్ళ ఏడుపు వాళ్ళేడుస్తారులే అన్నట్టు యిద్దర్నీ యించక్కా ఒదిలేసి పోతుందో కౌముదివారి 'ముత్యాల పల్లకి'లో తెలుస్తుంది!

యం. వి. ఆర్—ఏలూరు

1977 వచ్చింది. ఈసంవత్సరం కొత్తనటీనటులకూ చిన్ననటీనటులకూ ఎక్కువగా సహకరించాలిమీరు. ఏమంటారు?

కొత్త నటీమణులు దర్శకుల అధీనంలో ఆఫీసులనబడే అంతఃపురాల్లో మగ్గిపోతున్నారు. మనదాకారారు. కొత్త నటులు ఏదర్శకుడికో నిర్మాతకో 'బాడీ గార్డులు'గా బ్రతికేస్తున్నారు పెళ్ళాలకు చీరలు సర్దుతూ. ఇక చిన్ననటీనటులంటారా—వాళ్ళకి ఆల్‌రెడీ ఏవో ఒక దారి దొరికి పోయేవుంది గనుక మన దాకా రారు! కాగా మనం చెయ్యగిలిగింది వాళ్ళు చేయించుకోగలిగింది ఏదీ లేదు. వుండదు. వుంటేగింటే ఏదైనా పైకొచ్చిన పెద్దవాళ్ళతోనే!! ఎంత పైకొచ్చినా వాళ్ళకి యింకా ఏదో కావాలి! ఏదో ఏదో అయిపోవాలి! అందులో కృషిచేద్దాం—ట్రబుల్ సమ్ స్పాట్స్ మంచివికావు!!

ఎస్. ఎస్. ప్రకాష్‌రెడ్డి—హైదరాబాద్

మనిషి ఎప్పుడు చెడిపోతాడు?

సెక్సులో అయితే ప్రేమించినపిల్ల మోసగించినప్పుడు. రాజకీయాల్లో అయితే నిజాయితీగా నిలబడ్డప్పుడు. సమాజంలో అయితే ఉపకారంపొందినవాడు అపకారంచేసినప్పుడు. కథల్లో అయితే ఆడవాళ్ళు రాసే చెత్త చదవలేక కళ్ళుబరువెక్కినప్పుడు. సినిమాల్లో అయితే ఏ బాధాలేదు. ఎందుకో పసు షాట్‌లోనే చెడిపోయి కనిపిస్తాడు కథకు ఓ విలన్ అవసరమని ఏచవటో అనుకుంటాడు గనుక!!

అమావాశ్యకుముందు చంద్రుడు ఎప్పుడు కనబడతాడు! "దేవుడేగెలిచాడు"లో 8 గంటల దగ్గరనుంచే కనబడతాడు. ఎనిమిది గంటలకు ఎలా కనబడతాడో 12 గంటలకు కూడా అలాగే కనబడతాడు! ఏమిటండీ విజయనిర్మల కృషి యింతా అంతా అంటారు మీరు?

సారీ! నేనంత పిన్‌పాయింటుగా చూడలేదు. ఇప్పుడు గుర్తుకూడాలేదు ఆ ఘట్టం! విజయనిర్మల జవాబు వచ్చే సంచికలో చదవండి!

జయశుభఅట! ఎవరండీ యీమె?

కాకినాడ మంజులకూతురట! తనకంత కూతురుందని నాతో ఏనాడూ చెప్పలేదు దొంగ! తొలి పరిచయస్తుణ్ణి నాకే తెలియకుండా దాచిందంటే ఎంతైనా చెయ్యగలదామెను!!

మీ మంజుల మొన్నరాత్రి నాకు కలలో కనబడింది?!

శుద్ధ అబద్ధం. చచ్చుదద్దమ్మకూడా నమ్మదు. ఆరోజు బహిష్టు. పైగా కడుపునొప్పి! మీకల్లోకి ఆబాపతేదైనా వచ్చివుండాలేతప్ప ఆమె రావడానికి ఆవగింజంత కూడా అవకాశం లేదు!

మాటా-మంతీ

(8 వ పేజీ తరువాయి)

"నువ్వూరుకో గురూ! ఏమైనా ఆయనంటే నీకు కిట్టదు. దేవుడయ్యా—ఆయన దేవుడు. వేషాలు వేసి వేసి నిజంగానే దేవుడైపోయాడు. దేవుడు చేసిన మనిషి కదయ్యా ఆయన! మనుషుల్లో దేవుడు—ఆయనే స్వామీ—ఎందరి కుందయ్యా అచల్లని మనస్సు? చేయెత్తి దండం పెడుతోంది తెలుగు ప్రజ ఆయనపేరు వింటేనే పరవశించిపోయి...."—

భాస్కరం ముఖం ఎర్రబడిపోయింది. పెదవులు భావావేశంతో ఒణుకుతున్నాయ్!

ఇదొక రకం 'సోరా'! ఆపనాడదు! మౌనంగానే వింటున్నాను మరో సిగరెట్టు అంటించుకుని.

"కొంగు పట్టుకుని కుర్ర గంతులు వెయ్యలేకకాదు — అలాంటి వంటే ఆయన కసయ్యం—"

పొగ మింగానేమో విపరీతంగా దగ్గొచ్చేసింది నాకు. సిగరెట్టు పారేసి మంచినీళ్ళు తాగాను.

"ప్రజలకు ఆయన అన్నగారు. ఫీల్డుకు తండ్రిలాటివారు. ఆయన సినిమాలు ఆడుతున్న హాళ్ళు దేవాలయాలు"— భాస్కరం ధోరణి గండిపడ్డ ధవిళేశ్వరం ఆనకట్టమీద ప్రవాహంలా అలాగే పోతోంది!

"కొబ్బరికాయలు కొడుతున్నారు. హారతులిస్తున్నారు. ప్రసాదాలు పంచిపెడుతున్నారు.ప్రసవాలు జరిగాయి, బారసాలలు జరిగాయి—హాల్లో నయ్యా, హాల్లో! బుట్టల కొద్దీ గులాబీలు! టన్నులకొద్దీ మల్లెలు...."—ప్రవాహంకంటె స్పీడుగా సాగిపోతోంది ఆధోరణి!

అమృతాంజనం కోసం వెతుక్కుంటున్నాను గాని అది పెట్టిన చోట కనిపించలేదు. "కారణ జన్ముడయ్యా— ఆయన కారణ జన్ముడు. సమకాలీనులుగా మనం పుట్టడమే మన అదృష్టం. పెద్ద సుకృతం" ముక్తాయింపు పలికాడు భాస్కరం.

కొంచెం లేచాడు—"సర్లే! రేపటికి సిద్ధం చేసివుంచు, అవతల రేపటి అన్నదానానికి ఏర్పాట్లు చూడాలి. సెక్రటరీ పదవి అంటే ఆషామాషీయామరి...."భాస్కరం వెళ్ళిపోయాడు,

గాలివాన వెలిసినట్టయింది బుర్రకి! హోమియో డాక్టరు చెప్పే 'సోరా' యిదేనేమో! సోరా—మరోసారి ఆమాట అనుకున్నాను గాఢంగా నిట్టూర్చి! ఎవరి అభిమానులైనా యిదే ధోరణి. ఇదే భాగోతం. ఇదేహడావిడి. 'అభిమాని' అన్నవాడు కనిపిస్తే యీ సందు తిరిగి ఆ సందులోంచి పారిపోదాం అనిపిస్తోంది ఇదోరకం ఖర్మ!

—ప్రేమ్‌చంద్

ఎడిటర్స్ మెయిల్

(6 వ పేజీ తరువాయి)

ఒకప్పుడు పడుకుందుకుకూడా చోటు లేని దరిద్రస్థితి దాపురిస్తే ఓమిత్రుడి పంచని చేరాను. ఆపక్కవాటాలో ఓ పిల్ల ఏడుస్తోంది. యిద్దరు ముగ్గురు ఏదో బెదిరిస్తున్నారు. కంతలోంచి చూశాను. పిల్ల వెళపెళ్లాడిపోతోంది. వాళ్ళు ఎందుకు బెదిరిస్తున్నారో సులువుగానే అర్థమైపోయింది. మన పలుకుబడిని ఉపయోగించి వాళ్ళని బెదరగొట్టి సాగనంపి ఆపిల్లని కాపాడాను. అంతే—ఆతర్వాత రెండు మూడేళ్ళు తినిపారేసిందినన్ను అప్పుడప్పుడు చొక్కాలు కూడా చించిపారేసి!! గత జన్మలో నేనేదో హాని చేసివుంటాను గనుక యీ జన్మలో తీర్చుకుంది పిట పిటలాడుతూవచ్చి! అంతచేసినా ఒక్కటి మాత్రం నిజం. ఆమెముందు ఎపనైనా నన్నుగురించి ఒక్క తప్పుడు మాటన్నాచాలు రక్తం కక్కించి చంపేస్తుంది యిప్పటికీ!

ఇంట్లో భార్య అందం అందంలా కనబడదు. బయట ప్రతిపిల్లా ప్రతిఅప్పలమ్మా అందంగానే కనిపిస్తుంది. ఇది నాఒక్కడి గ్రహచారమేనా? లేక అందరిలోనూ యీ వీక్నెస్ వుంటుందా?

వుండదని చెబుతారు హిపోక్రాట్స్. అన్య భామల్ని ఆశించని మగాడు దేవుళ్ళలోకూడా లేడు. కొంతమందికి సాగదు, సాగనివాళ్ళందరికీ "నీతి" ఒక్కటేదిక్కు! దాన్నడ్డు పెట్టుకుని బ్రతికేస్తూ వుంటారు! నీతులుచెప్పేవాడికి గనుక ఛాన్సు తగిలిందా యిక అంతే!!

నాకు జ్ఞానం వచ్చినప్పటినుంచి చూస్తున్నాను. ఎప్పుడూ మంజుల మంజుల అని కలవరిస్తూనేవుంటారు. వెరైటీమీద వాంఛ పుట్టడం లేదా?

మీకింకా సంపూర్ణజ్ఞానం సిద్ధించలేదు: మంజులకిప్రాముఖ్యతయిస్తానేగానివెరైటీమీద వాంఛ పుట్టడంలేదనీ తీర్చుకోవడం లేదనీ అబద్ధం ఎలాచెబుతాను! నా నిజాయితీకే నాకంతగా లొంగిపోయింది మామంజుల! "ఎక్కడనుంచి రాక" అంది సీరియస్గా ఓరోజున గుప్పున కొడుతున్న నామీది సెంటు వాసన పీలుస్తూ. "చిన్న తప్పుజరిగిపోయింది. తట్టుకోలేక తొందరపడిపోయా నొకచోట" అని నిజంచెప్పేశాను! ఆమె భరతనాట్యం చెయ్యలేదు సరిగదా "వెరీగుడ్" అంది ఆనందంగా! ఆశ్చర్యపోయి "నువ్వు బాధపడ్డంలేదా యీర్ష్య రగలడంలేదా" అని అడిగాను. "నేనెందుకు బాధపడాలి? అది దానిఖర్మ! ఫస్టుటేక్ ఎప్పుడూ దరిద్రపు టేకేగదా. సెకెండ్ టేక్కి యింటికొచ్చేశారు. అంతకంటే ఏంకావాలినాకు?" అంది!!



ఆభంగిమలో పారేసిన తర్వాత అమాంతం 'కరికిలంఘించు సింహంబు కరణి' మీదపడి పోయేవాణ్ణి మగవాడనగలం గాని ఎలా పడిందో చూద్దాం అన్నట్టుగా యింత టైమ్ యిచ్చిన వాణ్ణి చాకచక్యం గలవాడిగా, పనివాడిగా ఒప్పుకోలేం! ఆడపిల్లకుండే ముందులుకన్న వెనకలు సహజంగా 'పిశాచాన్ని' సృష్టిస్తాయి మగవాడిలో! జయలక్ష్మి ఎందుకిలా పండిందన్నదీ పడ్డ తర్వాత జరగబోయేది ఎంతఘనంగా జరుగుతుందన్నదీ 'యీనాటిబంధమేనాటిదో' చిత్రంలో చూస్తారు ప్రేక్షకులు!

నిజంగా పరాయి ఆడదాన్ని ఏకోణంనుంచీ కూడా సెక్సీగా చూడకుండా తల్లిగాచూసే వాళ్ళున్నారంటారా యీలోకంలో?

చెప్పానుగా "సాగకపోతే" అందరూ తల్లులుగానే కనిపిస్తారని! అడిగితే కొడుతుందేమో అన్నభయం ఓపక్క—నా. ఆమెకు సన్నిహితంగా మసులుకోవాలన్న తపన ఓపక్కనా పీడించేగదా చాలామంది ప్రబుద్ధులు తారల్ని అమ్మా అనో చెల్లాయ్అనో వరసపెట్టేసి పిల్చేస్తూవుంటారు: అదోకరకం నపుంసకత్వం నిజానికి!

పెళ్ళాం పుటింటి కెళ్ళినప్పుడు ఒక్కడూ యింట్లో నిద్రపోతుంటే తెల్లవారు ఝామున తలుపుకొట్టి మీయింట్లో పెనం వుందా వుంటే ఒకసారి యిస్తారా అని అడిగిందట పక్కింటి అమ్మాయి నాస్నేహితుణ్ణి. మీరైతే ఏంచేసేవారు ఆపరిస్థితిలో!?

"నాదగ్గర పెనంలేదు: గరిటవుంది. పెనం నీదగ్గరుంటే యిస్తావేమో అని నిన్నే అడుగుదామనుకుంటున్నాను నిద్రలేపి" అని జవాబిచ్చేవాణ్ణి, గరిట ఎలావుంటుందో పెనం ఎలావుంటుందో లీలగా సంజ్ఞల్లో చూపిస్తూ! అదిసరేగాని పెళ్ళాం పుట్టింటికెళ్ళినప్పుడు ఒక్కడూ ఒంటరిగా ఎందుకు పడుకున్నాడు దౌర్భాగ్యుడు! నాకు నచ్చలేదు!!

లతీఫుద్దీన్ అహ్మద్—సుల్తానాబాద్

20 పేజీలతో (పైగా పెద్దసైజు) వస్తున్న పత్రికలు అరవై పైసలైతే పదహారు పేజీల కాగడా ఖరీదు ఒకరూపాయా?

సైజు పెద్దదైపోయినప్పుడు సహజంగా రేటెప్పుడూ తక్కువే వుంటుంది. సరుకున్న చిన్నసైజు కోసం రూపాయి ఖర్మేమిటి లక్షలు పోగొట్టుకున్నవాళ్ళున్నారు లోకంలో!

పి. త్రిమూర్తులు—సామర్లకోట

మీకు నచ్చిన నాగేశ్వరరావు చిత్రం ఒకటి చెప్తారా?

రామినీడు తీసిన కలిమిలేములు. రివ్యూ రాయవలసిన శ్రమకూడా ఏర్పడలేదు. సంచికకూ సంచికకూ మధ్య వచ్చి వెళ్ళిపోయింది!

కె. కుమార శేఖర్—ఏలూరు

కళాకారులకు (సినీతారలకు) అంత ధనాశ పనికిరాదని (బ్లాకుమనీ) మీ జర్నలిష్టులు గట్టిగా ఎందుకు హెచ్చరిక చెయ్యరు?

చెయ్యం! ఇచ్చేవాళ్ళుంటే మేంమాత్రం పుచ్చుకోమా మీవెర్రిగాని! అయాచితంగా అర్థాంతరంగా వచ్చి మీదపడే కాంతనూ కనకాన్నీ కాదనగలవాడింత వరకూ పుట్టలేదు! 'దొంగ' నీతులు చెప్పడం మనచేతకాదు!

వందేళ్ళు బ్రతకలేని తారకు వెయ్యేళ్ళకు సరిపడా డబ్బెందుకసలు?

వెయ్యేళ్ళ బ్రతుకును పాతికేళ్ళలో అనుభవించిపారెయ్యాలి గనుక! పూర్వం 'వంద' వుండేదాని విలువ యిప్పుడు పదివందలు కాలేదా!

ప్రేమ్చంద్—తణుకు

శోకపాత్రలతో బోరెత్తిపోయిందనిచెప్పిన శారద మళ్ళీ "మహాత్ముడు"లో ఎందుకేడ్చినట్టు?

అందరితోనూ ఏడిచాను. నాగేశ్వరరావుతో ఏడిస్తే ఒక వెరైటీ కావచ్చుగదా అని ఆశపడివుంటుంది పిచ్చిపిల్ల! అల్లరిచిల్లరగా సరదాగా హుషారున్న పాత్ర ఎప్పుడు పడుతుందోగాని శారదకు—అది సూపర్ హిట్టవుతుంది యిప్పుడు! నిజానికి ఆమెకున్న 'ఎస్సెట్సు' చాలామంది తారలకులేవు!

అన్నగారూ అన్న ఆప్యాయతకు చెందిన పిలుపు విని నటిస్తున్నాననీ, డబ్బుకోసం కాదనీ సెలవిచ్చారు యీమధ్య ఒకనటుడు! నమ్మమంటారా?

వైభవంలో వున్నంతవరకూ "వరస" అన్నవి తప్పవిక్కడ! వైభవం సడలేక వావికికూడా తావులేని చోటుయిదే! యీ "తమ్ముళ్ళ" కోసం త్యాగం చేస్తున్న ఆ "అన్న"ల్ని చూసినప్పుడల్లా నవ్వుకుంటూనే వుంటాం పత్రికల వాళ్ళం!

గోపీనాథ్ బాలల చిత్రం తీస్తారట!

అతివలతో విసిగిపోయివుంటాడు హీరోలమీద పగబట్టివుంటాడు! వెరీ! గుడ్!

కృష్ణకు నటశేఖర బిరుదెవరిచ్చారు?

ప్రజలు! వాళ్ళుయివ్వలేనిదీ విసరలేనిదీ ఏముంది గనుక యీరోజుల్లో!!

అంత చిన్నపిల్ల రోజారమణిని వర్ణిస్తూ "సుఖపారవశ్యం" అంటారా? బాగుందా మీకు?

చిన్నపిల్ల గనకనే అన్నాను. ఛాయాదేవిని అనగలమా! అదే ఛాయాదేవి అయితే నారాయణరావు ఎముకలు పొడిపొడిగా రాలిపోయుండేవి కిందికి!

ఎడిటర్స్ మెయిల్

డబ్బు సంపాదించాలంటే చెమటోడ్చక తప్పదు. కాని యిదేం ఖర్మ—సుఖపడే టప్పుడుకూడా చెమట్లు కక్కాల్సి వస్తోంది?

మీ వైపు నుంచి మీరు మాట్లాడుతున్నారు. ఆ వైపు నుంచి అడగండి చెబుతుంది—ఏరోజు ఎంతెంతగా కక్కిందీ! కక్కనిదే ఏదీలేదు: ఎంత కక్కామన్న దాన్ని బట్టే అంచనా వేసుకోవచ్చు ఎంత సుఖంపొందా మన్నది. డబ్బైనా సుఖమైనా చెమటలోంచే పుడతాయి. ఆంజనేయుడి చెమట లోంచి కాదూ అంతటి మత్స్యవల్లభుడు పుట్టింది!!!

జయసుధ ఎత్తుల్ని మరీ పెంచేసుకుంటోంది ఎలా వుంది మీకు?

ప్రస్తుతం బాగానేవుంది. కాని ఎత్తులు పెరిగి పెరిగి అందమైన వెశల్పుల్ని తినేస్తే 'వెరసి జయలలిత' అయిపోతుందేమో తొందరలో అన్న భయం కూడా వుంది!!

జయప్రద కనిపించినంత ఆత్మీయంగా జయసుధ కనిపించదు. కారణం?

జయప్రద ప్రస్తుతం మంచినటి! జయసుధ శోభన్‌బాబు చెప్పినట్టు కాస్త వప్పుసుద్ద! కొంచెం పిచ్చిపిల్ల!

వాగేశ్వ్రరావు ఒక లైబ్రరీ అంది కళాభిషేక్! మరి ఆవిడేమిటి?

ఆ లైబ్రరీలో వున్నంతవరకూ ఒక 'సోవియట్ భూమి'!! గెటప్ బాగానే వుంటుందిగాని ఎవడికీ విప్పాలనిపించదు!

చొకెట్లు మార్చినట్టు మగాళ్ళను మార్చేసే ఆడది పశ్చాత్తాపపడేదెప్పుడు?

సంపాదించిన డబ్బంతా గాలి కెగిరిపోయినప్పుడూ ఫీజిస్తే తప్ప యింజక్షన్ యివ్వనని డాక్టరు చెప్పినప్పుడూ!

కళ్ళకు చేతులడ్డం పెట్టుకుని దొంగ నవ్వు నవ్వే పిల్లని ఏం చెయ్యాలి?

ఏమీ చెయ్యక్కర్లేదు, మీరు కూర్చున్న చోటునుంచి ఒక్క అడుగు ముందుకు వెయ్యండి — ఆ పిల్లే పారిపోయి బోర్లా పడిపోతుంది బెడ్‌మీద మహా సిగ్గు ముంచుకొచ్చేసి. బోర్లా పడ్డదాన్ని ముందుకు తిప్పుకునే లోపల సాగేదే శృంగారం నిజం చెప్పాలంటే! ఆ తర్వాత ఆ పిల్ల అదృష్టం!!

వేశ్యకు సిగ్గుంటుందా?

వెళ్ళిన వాడి పలుకు తీరునుబట్టి, వేశ్యే సిగ్గుపడ్డం జరిగితే ఆ తర్వాత మీకు డబ్బివ్వవలసిన పని వుండదు. అవసరమనుకుంటే తనా వృత్తి మానేస్తుంది!

ఆదర్శందెబ్బతింటే దాన్ని నమ్ముకున్న మనిషి ఏమౌతాడు!

సుడిగుండాలు దెబ్బతిన్న తర్వాత జడల మీదా మెడల మీదా జబ్బల మీదా పడ్డ నాగేశ్వ్రరావులా బరి తెగిస్తాడు! కనరాని వంపుల్ని కసి కసిగా గాలించేస్తాడు నడిబజార్లో మానాభిమానాలని ఎవడేనా అంటే పగలబడి నవ్వుతూ!



ప్రసన్నంగా వున్నప్పుడు ఏ కొంచెం చూపించినా చాలు ఎంతో కొంత ధ్రిల్లు ఫీలవుతాం. ఇలా భద్రకాళిలా విజృంభించి యింతగా పైకెత్తేశాక మనిషన్నవాడు నిలబడలేడింక అక్కడ.ఫటాఫట్ జయలక్ష్మి ఎంతెత్తువుందో అంతగానూ పైకెత్తుతుందేమో చూద్దాం బాలయ్య సమర్పిస్తున్న 'యీనాటిబంధమేనాటిదో' చిత్రంలో!

శృంగారంలో 'అంచులు' అంటూవుంటారు గదా మీరు—కాస్త వివరిస్తారా అర్థం అయ్యేలా?

అంచులు అంటే ఎల్లలు అని నా భావం. మీకున్నలాటిదే మీకేదైనా తగిలిందనుకోండి 'యిదేమిటన్నట్టుగా'! అంతే! అది ఒక ఎల్ల—ఒక హద్దు! ఆ హద్దు దాకా మీరెళ్ళగలిగితే మరి గుమ్మందాటనివ్వదా పిల్ల! మీకు హద్దా గుమ్మమే ఆ తర్వాత!

ఫింపుల్‌గా వుంటేనే కాంచన బాగుంటుందట — అక్కినేని ఉవాచ! ఏమంటారు మీరు?

అది నిజం: ఇన్నాళ్ళకి విన్నాను ఒక్క రసగుళిక లాటి అభిప్రాయం ఆయన నుంచి! తెల్లగా ఎత్తుగా నాజూకుగా అక్కడక్కడ బలంగా ఎక్కడెక్కడో మిసమిసలాడుతూ వుండే ఆడదానికి వేరే ఆభరణాలక్కర్లేదు. కాంచన. కృష్ణకుమారి .... అబ్బ! వెరీగుడ్— మా యిద్దరిదీ యిప్పుడనిపిస్తోంది ఒకే టేస్టని!

ఎలాగైనా మీకు బద్ధకం ఎక్కువ— మంజుల విషయం మినహాయించి. ఒప్పుకుంటారా?

చచ్చినట్టు! ఆమె వల్లనేగదా యింత బద్ధకం అన్నదికూడా అర్థం చేసుకోగలరు!

కాకినాడ సత్యవతీ రాధా ఏమైపోయారు? మళ్ళీ ఆ పేర్లు ఎత్తడంలేదు మీరు. బాధగా వుండదూ మాకు?

నాకూ బాధగానే వుంది. ఈ మధ్య కాకినాడ వెళ్ళి తెగ వెతికాను వాళ్ళ కోసం—అడ్రస్సే కాదు. వూరు కూడా మారిపోయారట! విచారంలో వున్న నన్ను మరో చోటికి చేర్చాడు నా మిత్రుడు. ఆ పిల్ల అక్కినేని చెప్పినట్టు ఆనవర్ కాంచన. అడకత్తెలో పోకచెక్క చిత్తగొట్టినట్టు మొత్తం ఓపిక రాల్చేసుకుంది! ఆ దెబ్బతో మరచిపోయాను రాధ గురించీ సత్యవతి గురించీ!

"ఏఎండకా లంగా" అన్నారు మీరోసారి! మర్చిపోలేక పోతున్నాం ఆ జవాబు మరి ఏ వానకు ఏమిటన్నది భేతాళ ప్రశ్నలాగే మిగిలిపోయింది మాకు? మీ జవాబు?

ఏ వానకా వేడి—అని రాసుకోండి గుర్తుండేలా! వానలో వేడి అదృష్టవంతులకే అర్థమౌతుంది!

ముప్పయ్‌దాటిన ప్రౌఢ రోల్డుగోల్డు ఫ్రేమ్ కళ్ళజోడు పెట్టింది. అది చూశాక కొత్త అందం కనిపించింవామెలో :కళ్ళజోళ్ళ కాంతల తత్వ పరిచయం మీకెప్పుడైనా లభ్యమైందా?

కళ్ళజోడూ కాస్త పళ్ళెత్తూవున్న ప్రౌఢ సాంగత్యం దొరకాలేగాని దొరికిన తర్వాత మరి మనుషులకు కనిపించడు మగవాడు. పళ్ళెత్తు సహజంగా అందవికారం అనుకుంటాం మనం. పళ్ళెత్తులో కూడా కొన్ని చోట్ల ఎంత అందం వుంటుందో అంత యీజీగానూ దొరికిపోతూవుంటుందా నాలుక! తెనాలి గుడిసెల్లో వేడివేడి పెసరట్టులా ఎంత సేపటికీ అరిగిపోకుండా కరిగిపోతూనే వుంటుంది! కళ్ళజోడు ప్రౌఢ పరిచయాన్ని మరచిపోలేంగాని పది జన్మలకూ నమ్మకూడదు కూడా! సైదాపేట కోర్టుకు పోయానొకసారి అలాటి ఓ పళ్ళెత్తు కళ్ళజోడు దాన్ని దక్కించుకుందామని!

అక్కినేనికీ గుమ్మడికి తేడా

శ్రీ గుమ్మడి వెంకటేశ్వ్రరావు సరాసరి హిందీ ఫీల్డులోకి అడుగు పెట్టేశారు. ఆర్టిస్టుగా కాదు, నిర్మాతగా. నిర్మాత అంటే నిజానికి నిర్మాతకూడా కాదు శ్రీ ఎల్. వి. ప్రసాద్‌గారితో భాగస్వామిగా!

శ్రీ గుమ్మడి ఒకరకమైన రసపిపాసి. సంస్కృతి సభ్యత సెంటిమెంటు అంటే ఉప్పొంగుతుందాయన హృదయం. తెలుగులో వచ్చిన 'అమెరికా అమ్మాయి' చూసి ఆనందం పట్టలేక అర్జంటుగా బొంబాయి పరుగెత్తారు ప్రసాద్‌గారి దగ్గరకు. శ్రీ ప్రసాద్ కూడా 'అమెరికాఅమ్మాయి' చూశారు. ఇద్దరూ నిర్ణయానికి వచ్చేశారు 'ప్రస్తుతం హిందీకి తగ్గ సబ్జక్టు' అని.

పాశ్చాత్య నాగరికతలో పడికొట్టుకుపోతున్న భారత నారికి భారతీయ సంస్కృతిలోని సౌరభమెట్టిదో రుచి చూపిన చిత్రం అమెరికా అమ్మాయి. 'అమెరికాఅమ్మాయి చాలాబాగుంది. ఆపిల్ల చాలా బాగాచేసింది. ఆపాత్రకున్న గొప్పదనం రూపంలోకూడా వుంటే యింకా బాగుండేది. పిల్ల కొజ్జాలావుంది. పాత్ర బ్రహ్మాండంగా వుంది.' అన్న కాగడాశర్మ కామెంట్‌కు పగలబడి నవ్వారు శ్రీ గుమ్మడి. "ఆలోపం హిందీలో సవరించుకుంటున్నాం" అన్నారు.

"ప్రతి తండ్రీ తల్లీ తన బిడ్డలు తమ నాగరికతనూ తమ సంస్కృతినీ అలవర్చుకుని కళ్ళముందు కలకల్లాడుతుంటే అంతకంటె కోరుకునేదేముంటుంది. అలాటి బిడ్డల్ని చూసు కోగలిగిన తల్లిదండ్రులు ధన్యులు" అన్నారు శ్రీ గుమ్మడి 'అమెరికా అమ్మాయి' చెప్పిన నీతిని మరోసారి మననం చేసుకుంటూ.

సెక్సువద్దనీ సభ్యతనూ సాంప్రదాయాల్నీ పాటించమనీ సుడిగుండాలులో లెక్చర్లు దంచిన అక్కినేని ఆచిత్రం పెయిల్ అయేసరికి 'దసరాబుల్లోడు'గా మారిపోయాడు! సుడిగుండాలు హిట్టయివుంటే మరికొన్ని చిత్రాలు అలాటివితీసి మరికొన్ని నీతిపాఠాలు చెప్పివుండేవాడు. ఆ అదృష్టం ఆయనకీ ప్రేక్షకులకీ కూడా లేకుండాపోయింది. శ్రీ గుమ్మడి హిందీలో సినిమా తీద్దామనుకుంటూ 'దసరబుల్లోడు' తీద్దామనుకోలేదు. ఏ 'సెక్రటరీ'యో తీద్దామనుకోలేదు. 'అమెరికా అమ్మాయి' తీద్దామని దిగిపోయారు రంగంలోకి!

1976

1976 సం॥ ఏం సాధించింది అని సింహావలోకనం చేసుకుంటే నిరాశగా ఽ సాధించలేదు అని జవాబు వస్తుంది. ఈ సంవత్సరం (1976) ఒకనటుడుగానీ నటిగానీ దర్శకుడుగానీ నిర్మాతగాని సంపూర్ణంగా విజయాలు సాధించలేక పోయారు. 1976లో తెలుగు చిత్రాలు ఘోరపరాజయం పొందాయి. పరిశ్రమ ఆర్థిక సంక్షోభంలో పడిపోయింది.

1975తో పోల్చిచూస్తే చిత్రాల విడుదలల సంఖ్య పెరిగినా విజయాల సంఖ్య తరిగింది. 1976లో మొత్తం తెలుగులో 64 డైరెక్టు టేక్ చిత్రాలు అవతరించాయి వీటిలో 2ౌ చిత్రాలు ఘోరంగా అంతరించాయి. 21 చిత్రాలకు పెట్టిన పెట్టుబడులు రావచ్చు. 20 చిత్రాలు విజయాలు సాధించినా, యీ 20 చిత్రాలలో దాదాపు 10 చిత్రాలు 'ప్రిస్టేజి' ముఖ్యంగా ప్రదర్శింప బడ్డాయని చెప్పటకు ఎంతమాత్రం సంశయం లేదు.

రంగుల మోజులో మన నిర్మాతలు మునిగితేలుతున్నారనటానికి నిదర్శనం 1976లో కలర్ చిత్రాలు 30 విడుదల కావడమే; రీమేక్ చిత్రాల ఎడల నిర్మాతలు మోజు] చూపిస్తున్నారన దానికి నిదర్శనం 1976లో విడుదలయిన రీమేక్ చిత్రాలు 19. ఇందులో హిందీ ఆధారంగా నిర్మించినవి 11, తమిళంఆధారంగా నిర్మించినవి 6, మళయాళం ఆధారంగా నిర్మించినవి 2. తెలుగులో మంచి నవలున్నా నవలా చిత్రాలపై మన నిర్మాతలు ఎందుకు మోజు చూపరో అర్థంకాదు! 1976లో విడుదలయిన నవలా చిత్రాల సంఖ్య కేవలం 5 మాత్రమే!

ఇక యీ సంత్సరపు (1976)శతదినోత్సవ చిత్రాల్ని సమీక్షిద్దాం! జగపతి సిబ్బంది సంక్షేమం కొరకు శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ దర్శకత్వంలో, ఆయనే నిర్మించిన పిచ్చిమారాజు చిత్రం బాక్సా వద్ద గల్లంతయి, ఆ సంస్థ 'గుడ్‌విల్' కోసం 3 కేంద్రాలలో శతదినోత్సవాలుజరిపించడమయినది. పద్మాలయా వారు నిర్మించిన పాడిపంటలు చిత్రం వివిధ చిత్రాల అతుకుల బొంతయినా పి. చంద్రశేఖరరెడ్డిగారి దర్శకత్వప్రతిభవల్లా అందమైన సుందరదృశ్యాలు చిత్రించిన కెమెరా పనితనంవల్లా 7కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపబడి, హైద్రాబాద్ కేంద్రంలో [థియేటర్ల మార్పిడితో] రజతోత్సవం జరుపుకుంది. యవ్వనంకాటేసింది హైదరాబాదులో (థియేటర్లమార్పిడితో) శతదినోత్సవం జరుపుకుంది. ఇద్దరూ ఇద్దరే 5 కేంద్రాలలో చెప్పుకోదగ్గ విజయంతో శతదినోత్సవాలు జరుపుకుని, శోభన్‌బాబుకంటె కృష్ణంరాజుకు మంచిపేరు తెచ్చిపెట్టింది. అంతులేనికథ చిత్రం 4 కేంద్రాలలో సంతృప్తి కరంగా శతదినోత్సవాలు జరుపుకుని, ఆ చిత్ర కథానాయిక జయప్రదకు



జాకెట్లు చిక్లే యిలాటి జాణలు పల్లెసీమల పుంతల్లో పదే పదే తారసపడతారని చెప్పారు పి. సి. రెడ్డి మనకు "పల్లెసీమ"లో! అదే నిజమైతే, పిల్చినచోటికి పిల్చిన సమయానికి పిల్లలొచ్చేస్తారంటే కాగడా కార్యాలయం ఆ వూరికే మార్చేద్దాం అన్నారు ప్రింటరు డాక్టరుగారు! ఒళ్ళొచ్చిన కొద్దీ చెక్కిళ్ళలో నిగనిగలూ వాటితోపాటు చూపుల్లో కాంతులూ సహజం జయసుధవంటి ఆడపిల్లలకు!

మంచిపేరు తెచ్చిపెట్టింది. ఇక యీ సంవత్సరం 250 రోజులు (హైదరాబాద్‌లో థియేటర్ల మార్పిడితో) ప్రదర్శింపబడి ఎక్కువ రోజులు ప్రదర్శింపబడిన ఘనత ఈ చిత్రందే. ఇక, ఈ సంవత్సరం సూపర్‌హిట్ ఆరాధన చిత్రం మాత్రమే! ఈ చిత్రం 14 కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకుని హైదరాబాద్‌లో (థియేటర్ల మార్పిడితో) రజతోత్సవంకూడా జరుపుకుంది. 1976లో 10 కేంద్రాలకు మించి ఆరాధన మినహా మరే చిత్రమూ శతదినోత్సవం జరుపుకొనలేక పోయింది. 1976లో వినోదపు పన్ను మినహాయించబడిన ఏకైక చిత్రం 'కవిత' మహిళా దర్శకురాలు శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో తయారై 1 కేంద్రంలో శతదినోత్సవం జరుపుకుంది. మనుషులంతా ఒక్కటే చిత్రం 4 కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకుని దర్శకుడు దాసరి నారాయణరావుకు మంచిపేరుతెచ్చిపెట్టింది. సెక్రటరీ చిత్రం 6 కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకున్నా, ముందుగా ప్రేక్షకులు అంచనా వేసుకున్న తీరులో విజయం సాధించకపోవటం విచారకరం. నాపేరే భగవాన్ 3 కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకుని హీరో రామకృష్ణకంటె కారెక్టర్ నటుడు సత్యనారాయణకు మంచిపేరు తెచ్చిపెట్టింది. కృష్ణంరాజు నిర్మించిన భక్తకన్నప్ప చిత్రం 6 కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకుని, హైదరాబాదులో (థియేటర్ల మార్పిడితో) 250 రోజులు ఆడుతుందని అంచనా వేయబడి దర్శకుడు బాపు నటుడు కృష్ణంరాజులకు మంచిపేరు తెచ్చింది.

జ్యోతి హైదరాబాద్‌లో థియేటర్ల మార్పిడి విధానంతో శతదినోత్సవం జరుపుకొని, నటి జయసుధకూ దర్శకుడు కె. రాఘవేంద్రరావుకూ మంచిపేరు తెచ్చిపెట్టింది. నేరం నాదికాదు ఆకలిది సగటు చిత్రం. హైదరాబాదు విశాఖపట్నము గుంటూరు వంటి పెద్ద కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకొనలేక ఇతరమైన 4 కేంద్రాలలో శతదినోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రం విజయవాడలో నూరు రోజులు ప్రదర్శింప బడటానికి 2 థియేటర్లు మారింది; ఇక బంగారు మనిషి. రామారావుకు అపకీర్తి తెచ్చిన చిత్రం యిది. విజయవాడలో 3 థియేటర్లు మారి శతదినోత్సవం జరుపుకోవడం హాస్యాస్పదం! పొగరుబోతు చిత్రం దర్శకుడుతాతినేని ప్రకాశరావుగారికి అపకీర్తి తెచ్చింది. హైదరాబాదులో సుమారు 10 థియేటర్లు వరకూ మారి శతదినోత్సవం జరుపుకున్న యీ చిత్రం నచ్చినదని అన్నవారు ఒక్కరూ లేకపోవడం గమనార్హం! ఇంకా మహాత్ముడు మొనగాడు తూర్పుపడమర భలే దొంగలు అమెరికాఅమ్మాయి శతదినోత్సవాలు జరుపుకునే సూచనలున్నాయి!!

ఇక వ్యక్తుల చరిత్రను పరిశీలిస్తే మంచిపేరు తెచ్చుకున్న వారు యీ ఏడు లేకపోవటం శోచనీయం. ఆంధ్రుల అగ్ర నటుడుగా వెలుగుతున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సంవత్సరంన్నర తర్వాత వెండితెరపై కనిపించిన తొలిచిత్రం మహాకవి క్షేత్రయ్య అభిమానుల అంచనాల్ని తల్లక్రిందులు చేసింది. మిగిలిన 2 చిత్రాలూ అంతంతమాత్రమే. కొన్ని పత్రికలు పొగిడినట్లు "1976 సూపర్ స్టార్" ఎన్.టి.ఆర్. కాదు. ఎందుకంటే. ఆయన యీ ఏడు 8 చిత్రాలలో నటించినా విజయాలు పొందిన చిత్రాలు 3 మాత్రమే! ఒకచిత్రం ప్రిస్టేజికోసం ప్రదర్శింపబడింది. 1975 లో ఎక్కువ విజయవంతమయిన చిత్రాలలో నటించి 'విర్రవీగి' పోయిన శోభన్‌బాబు, యీ ఏడాది వీగిపోయాడు. 1975 లో ఎక్కువ విజయవంతమైన చిత్రాల దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న దర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు 1976 లో ముద్దబంతి పువ్వు, పాడవోయి భారతీయుడా తీసి అపకీర్తి పాలయాడు. సంపూర్ణ రామాయణం వంటి అందమైన కళాఖండాన్ని అందించిన బాపు సీతాకళ్యాణం ద్వారా విమర్శల పాలయాడు! మాంగల్యానికిమరోముడి, ప్రేమబంధం ద్వారా కె. విశ్వనాథ్ ఆశించదగిన పేరును ఆర్జించలేకపోయాడు. యీ ఏడు కృష్ణ ప్రదర్శించిన 'గొప్ప' లేవీ లేకపోయినా 'సంచలనకారుడు'గా మిగిలి పోయాడు!

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమకు 5 గురు క్రొత్త దర్శకులు పరిచయమయారు. వారిలో ఆర్టిస్టు కె. ఈశ్వరరావ్ దర్శకత్వం వహించిన అయినవాళ్ళు ఘోరపరాజయం పొందటంతో ఆయన జన్మలో దర్శకత్వం వహించననిఅన్నారు. పత్రికా విలేఖరి గౌతమ్ దర్శకత్వంలో వెలువడిన "వనజ గిరిజ" తీవ్రంగా దెబ్బ తినడంతో, ఆ చిత్ర నిర్మాత శ్రీ కుప్పుస్వామి ఋణబాధలకు లోనై. క్రొత్త నిర్మాతలకు హెచ్చరికగా ఆత్మ హత్య గావించుకున్నాడు! యస్. డి. విజయబాబు దర్శకత్వంలో వెలువడిన వధూవరులు

(తరువాయి 19 వ పేజీలో)

స్పెషల్ న్యూస్



ఎవరైనా అంటే అన్నారని బాధపడతారేగాని తారలు, విజానికి ఆ ఒంటికి చెందిన భాగాలేనా అవి?! అయితే పిల్ల పిసరంతవున్నా పెద్ద పెద్ద సైజులున్నవాళ్లు లేరా అని అడగచ్చు ఏలూరు రైలుకట్ట దాటిపోయొచ్చేవాళ్ళు కొందరు! ఉండచ్చు! —కాని అది అందమా అన్నదే అసలు ప్రశ్న! 'రాజా కోరిన రోజా' లో చూడచ్చు ప్రేక్షకులు యీ వింతర్లో వింత సౌరభాల్ని!

ఎప్పుడో పోయిన సి. ఎ. ఆర్, తర్వాత పోయిన డి. ఎల్. యీమధ్య పోయిన కడారు నాగభూషణంగార్లు స్వర్గంలో కలుసుకున్నాక జరిగిన విషయాలూ .... వారి వాదిపడాలూ బైట పడ్డాయి! —ఇక చదవండి!

(డి. ఎల్. నారాయణ ఆమధ్య చని పోయారు. అంతకు కొన్నేళ్ళముందే సి. ఎస్. ఆర్. అస్తమించారు. ఈ మధ్యనే కడారు నాగభూషణంగారు పరమపదించారు — ముగ్గురూ కలుసుకున్నారు స్వర్గంలో—)

సి. ఎస్. ఆర్. గారు రంభ తాకిడికి లోతైపోయిన నులక మంచంలో కూర్చున్నారు. నాగభూషణంగారు తాంబూలపు పళ్ళేన్ని అటుపెట్టి ముక్కాలిపీటమీద కూర్చున్నారు. డి. ఎల్.గారు అటూయిటూ తిరుగుతున్నారు. సడన్‌గా డి. ఎల్. కడారు నాగభూషణంగార్ని అడిగారు — "మన వాడు ఎలావున్నాడ"ని.

"మనవాడంటే?"—అర్థంకాక అడిగారు నాగభూషణంగారు!

"అదే! హీరోకృష్ణ?"

"అతనికేం! ఝూమ్మని వెలుగుతున్నాడు — కురుక్షేత్రం తీస్తున్నాడు—పూర్తయిపోయుంటుందికూడా యీపాటికి"

"అందుకే అడుగుతున్నాను. కురుక్షేత్రం పూర్తయినట్టేనా—అదిచెప్పండి?"

"నేను బయలుదేరేప్పటికి అతడు ప్రారంభించాడు. మరి పూర్తయిందో లేదో నాకుతెలియదు"

"ప్రారంభించాడుగా! పూర్తికాక తప్పదు! అతను కృష్ణ. సాహసి!" —అన్నారు డి. ఎల్.

"అవతల ఎన్. టి. రామారావు కర్ణ తీస్తున్నాడు!—ఏమౌతాదో ఏమిటో పాపం కృష్ణ!—" నసిగారు నాగభూషణంగారు.

"ఏమైతేనేం! ఎదురు నిలిచి తీశాడా లేదా భారతాన్ని?" — గద్దించారు సి. ఎస్. ఆర్.

డి. ఎల్. మళ్ళీఅడిగారు నాగభూషణంగార్ని —"మీరు బయలుదేరేప్పటికి పరిస్థితి ఎలావుంది"అని!

నాగభూషణంగారు తడబడుతున్నారు జవాబు చెప్పడానికి!

"ఎలావుండేమిటి — నీముఖం — సాధిస్తాడుకృష్ణ—నేను మళ్ళీభూలోకంలో పుడితే కృష్ణకే పుడతాను" అన్నారు సి. ఎస్. ఆర్.

డి.ఎల్. ఆశ్చర్యపోయారు. "ఎందుకు? ఏమిటి వాడిలో ఘనత?"—అడిగారు.

"దేవదాసు తీయించాననీ—సీతారామరాజు తీయించాననీ నువ్వే చెప్పావుగా! నీలాటి దౌర్భాగ్యుడి మాటలు నమ్మి ఆత్మ ధైర్యంతో ముందుకుపోయిన ఆ ధీరుణ్ణి మొనగాడు అనాలా మతిలేనివాడు అనాలా?—మొనగాడుగానే నిలబడతాడు అసలంటూ అంత ధైర్యమున్నవాడు!!

"బాగాచెప్పారు" అన్నారు డి. ఎల్. అంటూనే నాగభూషణంగార్ని మరోప్రశ్న వేశాడు. "యిప్పుడు పరిశ్రమలో కృష్ణ పరిస్థితి బెటరా? నాగేశ్వరావు రామారావుల పరిస్థితి బెటరా?" అని!

"అది నేను చెప్పకూడదు. చచ్చిపోయేంతవరకూ నాగేశ్వరావు యిచ్చిన 250 రూపాయల నెలసరిభరణంతోనే బ్రతికాను నేను" అన్నారు నాగభూషణంగారు.

"నీ నెలసరివేతనం మండా! నేనడుగుతున్న దానికి జవాబు చెప్పు! యిప్పుడు ఎవరు పైనున్నారు?" — సి. ఎస్. ఆర్!

"అందరూ పైనేవున్నారు" అన్నారు నాగభూషణంగారు కాస్త బాధపడుతూ!

"నాగేశ్వరావూ రామారావూ కృష్ణ ముందు యిప్పటికీ ఓడిపోలేదా?" మళ్ళీ గద్దించి అడిగాడు డి. ఎల్.

"లేదు. లేదు. నిజం" అన్నారు నాగభూషణంగారు.

"పోనీ కృష్ణకూడా నాశనంకాలేదా?" మళ్ళీ అడిగారు డి. ఎల్.

"లేదు అతనూ బాగానేవున్నాడు."

నాగభూషణంగారి జవాబుకి డి. ఎల్. మళ్ళీ పచారు ప్రారంభించారు.

సి. ఎస్. ఆర్.కి అర్థంకాలేదు డి.ఎల్. బాధకు కారణం ఏమిటో?

"ఎందుకయ్యా! అలా బాధ పెడతావ్ నాగభూషణాన్ని?ముందేమో నాగేశ్వరావూ రామారావూ ఓడిపోలేదా అన్నావ్? తర్వాతేమో కృష్ణ నాశనంకాలేదా అన్నావ్?"—నులకమంచం అదిరిపోయి విరిగిపోయేలా అడిగారు!

డి. ఎల్. కాస్త చల్లబడ్డాడు సి. ఎస్. ఆర్. అరుపుతో!

"నాప్లాను చెడిపోయింది!"—డి. ఎల్ నసిగాడు తనలోతనే!

"ఏమిటా ప్లాను?"—గద్దించాడు సి. ఎస్. ఆర్.

"రామారావునీ నాగేశ్వరావునీ కృష్ణ చేత కొట్టిద్దామనుకున్నాను. అందుకే దేవదాసు తీయించాను పట్టుబట్టి. ఆలాగే సీతారామరాజుకూడా నేనే తీయించాను పురికొల్పి".

"ఓరి నీతస్సాచెక్కా! నువ్వా అవన్నీ చేయించింది! నీకు బుద్ధిలేదూ నాగేశ్వరావు నటించిన దేవదాసు వుండగా కృష్ణచేత తీయించడానికి!"—నాగభూషణం.

"బుద్ధివుంది కనుకనే చేయించాను. తీయించాను. అలాగే సీతారామరాజుకూడా! అయినా వాళ్ళిద్దరూ బాగున్నారంటే—అదే నాకు నచ్చడంలేదు—"

"అర్భకుణ్ణి పట్టుకొచ్చి అటువంటి సబ్జక్ట్సు తీయిస్తావా? పైగా వాళ్ళు ఓడిపోలేదని ఏడుస్తావా—" గద్దించారు సి. ఎస్. ఆర్.

"సీతారామరాజు సక్సెస్ అయింది. దేవదాసే పోయింది—" అన్నారు డి. ఎల్ కాస్త సగర్వంగా!

"అసలా సినిమాలు ఎందుకు తీయించావ్ ఆశుర్రాడిచేత?—ఇందాకా అన్నావే ఏదో 'ప్లాను' అని! అదేమిటి!—"అడిగారు సజావుగానే సి. ఎస్. ఆర్.

"నాకు నాగేశ్వరావూ ఒకటే. రామారావూ ఒకటే. కృష్ణ అంతకంటె అధికుడేమీ కాదు —"

"మరి!—ఆకుర్రాణ్ణి ఎందుకు ఆ సినిమాలుతియ్యమని ప్రోత్సహించావ్"—మళ్ళీ అరిచారు సి. ఎస్. ఆర్.

"రామారావునీ నాగేశ్వరావునీ కృష్ణ కొట్టగలిగితే వాళ్ళిద్దరూ పోతారు—వాళ్ళిద్దరూ గెలిస్తే కృష్ణ పోతాడు—అదీ నా సంకల్పం—" —డి. ఎల్. జవాబు!

"ఎవరు పోతే—నీకు ఒరిగిందేమిటి?"—

"ఎవరుపోయినా వాళ్ళల్లో ఆఒక్కడూ గాని యిద్దరూగాని పోవడం నాలక్ష్యం!—

"అంటే—" అమాయకంగా అడిగారు సి. ఎస్. ఆర్.

(తరువాయి 19 వ పేజీలో)



పెళ్ళికాని పడుచుౖరాళ్ళు అరుగుమీద గదిలోకి అద్దెకొచ్చినప్పుడు, పిల్లలు లేని పెళ్ళాలు మొగుళ్ళు సినిమాకి పోగా చూసి యిలా బరువులు తూసించుకోవడం సర్వసహజం కొన్ని కొంపల్లో. అయితే యిక్కడ జయచిత్ర పెళ్ళయిన పిల్లలా కనిపించడంలేదు గనుక తర్వాత బరువులూ బాధ్యతలూ ఆ పిల్ల తల్లిదండ్రులవే అని నిరూపించబోతున్నాడు కృష్ణ! శ్రీరామానాయుడు తీసిన "సావాసగాళ్లు"లో శృంగార పాకానికి ఒక "వైట్‌లిఫ్టింగ్" వ్యాపారమిది!

ఖరాటూలు

రామారావుగారి "దాన వీర శూరకర్ణ" జనవరి 5న సెన్సారు కావాలి. ఆ సాయంత్రానికి వూరంతా గుప్పుమంది ఆ చిత్రం సెన్సారుకాలేదని. అల్లికలూ చిలవలూ పలవలూ ఒకటేమిటి పెద్దపెద్ద కథలు తయారయి పోయాయి' జరిగిందేమిటంటే రామారావుగారు సెన్సారుకు బ్లాక్ అండ్ వైట్ ఫిలిమ్ పట్టుకెళ్ళారు. "మీరు కలర్‌లో కదా తీసారు. కలర్ పిక్చరైతే తప్ప చూడం." అన్నారట సెన్సారు వాళ్ళు. ఫీల్డులో ఇంత అనుభవం వున్న రామారావుగారు సెన్సారుకు బ్లాక్ అండ్ వైట్ ఫిలిమ్ ఎందుకు పట్టుకెళ్ళారన్నది ఒక ప్రశ్నే. మర్నాడు సాయంత్రం అంటే 6వ తేదీ తిరిగి టైమ్ యిచ్చారట సెన్సారు వాళ్ళు రామారావుగారికి—కలర్ ప్రింట్ తెస్తే చూస్తామని. 6వ తేదీని ఆయన కలర్ ప్రింట్ చూపకపోతే పండక్కి ఆ చిత్రం విడుదల కావడం అసంభవమే మరి! అసలు జరిగింది ఇదైతే రామారావు గారి పిక్చర్ సెన్సారు వారు ఒప్పుకోలేదు అన్నంత గలభా సృష్టించేసి ఫీల్డును అదరగొట్టేసారు కొందరు బుద్ధిమంతులు!!

* * *

శోభన్‌బాబుకు నిర్మాతలిస్తానన్న డబ్బు పూర్తిగా చెల్లించనందున సెట్‌లోకి వచ్చి కూడా పనిచెయ్యనని కారెక్కి చక్కా పోయాడట! ఎక్కడ జరిగిందీసంఘటన? —అదే మరిగమ్మత్తు! ఈసంఘటన జరిగింది "కురుక్షేత్రం" సెట్‌లోనట! అంతే సంగతులు—వెంటనే కృష్ణకీ శోభన్‌కీ చెందిన "శ్రేయోభిలాషులు" కాగడాశర్మకి ఫోన్‌లు చేసేశారు. "ఇద్దరికీ అయిపోయింటగా"అని. ఎంక్వైరీ చేస్తే ఒకరోజు కాంబినేషన్‌కు చెందిన ఓఆర్టిస్టు సకాలానికి రాని సందర్భంలో శోభన్‌బాబును పంపించెయ్యవలసి వచ్చింది అన్నది తేలింది ఒక స్పోక్స్‌మన్ వల్ల!

* * *

ఆంధ్రపత్రిక శ్రీనివాస్‌ని జయసుధ ఇంట్లోంచి గెంటేసింది, రక్కేసింది, గిల్లేసింది—ఇవీ వార్తలీమధ్య! అలా జరగడానికి వీల్లేదు అన్నాడు కాగడాశర్మ. ఒకటి మాత్రం నిజం. శ్రీనివాస్ జయసుధకు "అవసరమైన పనులు" చేసి పెట్టేవాడట. నిర్మాతలకు కాల్‌షీట్స్ కూడా తనే ఇచ్చేవాడట. ఈ "సేవ"కు గాను జయసుధ శ్రీనివాస్‌కు "నెలకు వెయ్యి రూపాయలు" ఇచ్చేదట. శ్రీనివాస్ చిట్టచివరికి ఒకేకాల్‌షీట్ ముగ్గురునలుగురు నిర్మాతలకుఇచ్చేసాడట. తేదా వచ్చేటప్పటికి నిర్మాతలు పేచిమనకం తారకంగారు పడడం సర్వసహజమేకదా!—కాగా జయసుధ శ్రీనివాస్‌కి ఓనమస్కారం చేసేసి సత్యనారాయణకి మంచి చెడ్డలు చూస్తున్న సారథిని ఆ ఉద్యోగంలో నియమించుకుందట. కాల్‌షీట్స్ తీసుకున్న ముగ్గురు నల్గురు నిర్మాతల్ని సర్దుబాటు చెయ్యడానికి సారథి ప్రయత్నించబోతే "నాకాల్‌షీట్‌లు నావే జాగ్రత్త" అన్నాడట రామానాయుడు! శ్రీనివాస్ ఆంధ్రపత్రిక దినవారపత్రికల బిజీలో పడివుంటాడు సర్వదా! అంత బిజీ మనిషివల్ల ఓ చిన్న పొరపాటు జరిగి వుండవచ్చు—దానికింత అపవాదూ—అల్లకల్లోలమూనా? ఒకే కాల్‌షీట్ టైమ్‌లో నలుగురు నిర్మాతలకి పనిచేస్తున్న ఆర్టిస్టులెందరో వున్నారీరోజుల్లో! జయసుధ కూడా అలాగే పనిచేయగలదు అనుకుని వుండచ్చు పాపం ఆపిచ్చి పాత్రికేయుడు!!

—జగన్

1976

(17 వ పేజీ తరువాయి)

మరో గొప్ప అపజయం సాధించింది. సి. వి. రమణ్‌జీ దర్శకత్వంలో వెలువడిన రాజుబాబు మనిషి రోడ్డునపడ్డాడు, తిరుపతి చిత్ర నిర్మాత హనుమాన్ ప్రసాద్ దర్శకత్వంలో వెలువడిన దేవుడుచేసిన బొమ్మలు చిత్రాలు కూడా దెబ్బతిన్నాయి. ఈ 5 గురు దర్శకులలో ఒక్కరు కూడా నిలబడే అవకాశాలు తక్కువ.

ఏది ఏమైనా 1976 వ సంవత్సరము తెలుగు చలనచిత్ర పరిశ్రమపాలిట అపజయ సంవత్సరమని చెప్పక తప్పదు. 1975లో పేరుపొందిన వ్యక్తులు 1976లో పేరు పొందలేకపోయారు. స్వరబ్రహ్మ బిరుదు అనంతరం శ్రీ కె. వి. మహదేవన్ ఒక్క చిత్రంలోగూడా సరైన సంగీతం వినిపించలేకపోయారు 1976 లో. అందరి పాలిట విషాదంగా పరిణ విల్లిన ఈ 1976 పరిస్థితి 1977 లో రాదని ఆశించటంలో ప్రేక్షకుల తప్పులేదు. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనేందుకుప్రయత్నించటం మరల తెలుగుపరిశ్రమలో గత వైభవాన్ని నిలబెట్టడానికి కృషి చేయటం తెలుగు చలన పరిశ్రమకు చెందిన అందరి కర్తవ్యం.

—పంతంగి రవీంద్రశ్రీనివాస్

స్పెషల్‌న్యూస్

(18 వ పేజీ తరువాయి)

"అది అంతే! నేను బ్రాహ్మణ్ణి—నాశనం చూసింది వాళ్లు! అందుచేత నాకు నాగేశ్వరరావు పోయినా రామారావు పోయినా కృష్ణపోయినా ఎవరుపోయినా ఒకటే—"—అరిచాడు డి. ఎల్.

"అందుకా యింత చేశావ్'—ఎంత కక్షరా నీకు వాళ్ళమీద—" నసుగుతూ కూర్చున్నాడు కూలబడి సి, ఎస్. ఆర్.

"అసలు మేం ముగ్గురం—" అన్నారు డి. ఎల్. మరేదో చెప్పబోతూ,

"ఎవరు ఆముగ్గురు?" అన్నారు సి. ఎస్. ఆర్.

"నేను—రిపబ్లిక్ సీతారాం—డి. బి. నారాయణ. పరిశ్రమలో బ్రహ్మణీకాన్ని నిలబెట్టాలనుకున్న వాళ్ళం. ఒకణ్ణి యిక్కడికి వచ్చేశాను. రెండోవాడు సీతారాం— అస్త్రసన్యాసం చేశాడు. మూడోవాడున్నాడు— వాడు ఎందుకూ పనికి రాడు—ఆత్మ ద్రోహి—"

సి. ఎస్. ఆర్. కి ఆశ్చర్యం వేసింది.

"అంటే — మిగిలినవాడు డి. బి. నారాయణేగదా— ఏం చేసుకున్నాడు ఆత్మద్రోహం?—"అడిగారు.

"అన్యకులస్తులమీద కక్షకట్టి సాధించడం మనలక్ష్యం అనినేను పదే పదే చెప్పివస్తే వాసరి దర్శకత్వం కోసం కాకా పట్టి కాగడాశర్మకే ఎగనామం పెట్టబోయాడు"

"అప్పుడేం జరిగింది?"

"ఆయన తీసిన సినిమా గంగలో కలిసిపోయింది, బ్రహ్మణీకం మంటకలిసిపోయింది. కాగడాశర్మ సంగతులు గ్రహించేసి వార్నింగ్ యిచ్చేశాడు—"

"ఎవరికి—"

"ఎవరికేమిటి?—మన బ్రహ్మణీకానికే—యిదంతా ఆ డి. బి. ఎన్. బ్రతికుండడం వల్ల వచ్చిన ముప్పు!

"కాగడాశర్మ బ్రాహ్మడు కాడా?" —అడిగారు సి ఎస్. ఆర్.

"కాడు! అయితే ఎప్పుడో మనలో కలిసేవాడు"—డి. ఎల్ జవాబు! *

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor : K. Kameswara Sarma, Phone : 442036. Publisher ; DOCTOR Phone: 441316

KAGADA 15-1-77 20 R. No. 8223/57 REGD. No. M. 7567 Re. 1-00

కాగడా

- స్వర్గంలో డి. ఎల్. నారాయణ కన్ఫెషన్స్
- బ్రతికున్న తారలమీద ఘాటైన విసుర్లు
- సి. ఎస్. ఆర్. విచారం : కడారు వారి బ[illegible]ధ
- అవీ యివీ : నిప్పురవ్వలు : స్పెషల్ న్యూస్

